TG TEL/25/A1234
www.kakatiyanews.com
ఉత్తరం
కాకతీయ
శుక్రవారం, 25 సెప్టెంబర్ 2026 | సంపుటి: 02 సంచిక: 38 | పేజీలు: 4 వెల: 5

# దానం అనర్హతపై బీఆర్ఎస్ పోరాటమే గెలిచింది

- రెండున్నరేళ్ల న్యాయ పోరాటం తర్వాతే వేటు
- హైకోర్టు తీర్పునే సుప్రీంకోర్టు సమర్థించింది
- పార్టీ మారిన మిగతా ఎమ్మెల్యేలపై కూడా పోరాటం
- కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయి
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి




**కాకతీయ, హైదరాబాద్:** దానం నాగేందర్ అనర్హత విషయంలో హైకోర్టు, సుప్రీంకోర్టు తీర్పులు అద్భుతమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత కోసం 2024 మార్చి 24 నుంచి బీఆర్ఎస్ లీగల్ సెల్ పోరాడుతోందని, రెండున్నరేళ్ల న్యాయ పోరాటం తర్వాత దానం నాగేందర్‌పై వేటు పడిందని తెలిపారు. 2024 మార్చి 14న దానం నాగేందర్ కాంగ్రెస్‌లో చేరారని, మార్చి 18న స్పీకర్‌కు ఫిర్యాదు చేశామని కౌశిక్‌రెడ్డి చెప్పారు. మార్చి 21న దానం నాగేందర్‌ను కాంగ్రెస్ పార్లమెంటు అభ్యర్థిగా ప్రకటించిందని, ఏప్రిల్ 10న హైకోర్టును ఆశ్రయించామని తెలిపారు. జూలై నుంచి విచారణ ప్రారంభమైందని, 2025 జూలైలో స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు ఆదేశించిందన్నారు. 2026 మార్చి 11న స్పీకర్ దానంకు అనుకూలంగా నిర్ణయం తీసుకోవడంతో వెంటనే హైకోర్టును ఆశ్రయించామని చెప్పారు. సెప్టెంబర్ 18న హైకోర్టు దానం నాగేందర్‌ను అనర్హుడిగా ప్రకటించిందని, అదే రోజు కేవియట్ దాఖలు చేశామని తెలిపారు.

**బీజేపీపై కౌశిక్‌రెడ్డి ప్రశ్నలు**

దానం అనర్హత కోసం పోరాడింది బీఆర్ఎస్‌నా, బీజేపీనా అని ప్రశ్నించారు. మిగతా 8 మంది పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో బీజేపీ ఎందుకు పోరాడలేదని నిలదీశారు. ఇప్పుడు తీర్పు వచ్చిన తర్వాత దాని ఘనత తమదేనంటూ బీజేపీ నేతలు చెప్పుకోవడం సరికాదన్నారు. దానం నాగేందర్ హైకోర్టు తీర్పు తర్వాత సుప్రీంకోర్టుకు వెళ్లనని

........(తరువాయి 2లో)



ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. తనను ఎమ్మెల్యేగా అనర్హుడిగా ప్రకటిస్తూ తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ దాఖలు చేసిన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. హైకోర్టు తీర్పులో జోక్యం చేసుకోవడానికి ఏమీ లేదని స్పష్టం చేసింది. ఒక పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి మరో పార్టీ అభ్యర్థిగా లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసిన అంశాన్ని సుప్రీంకోర్టు విచారణలో పరిగణనలోకి తీసుకుంది.

# దానంకు సుప్రీంలో షాక్




## ఎమ్మెల్యేపై అనర్హత వేటు ఖరారు

- హైకోర్టు తీర్పులో జోక్యానికి సుప్రీం నిరాకరణ
- మరో పార్టీ తరపున పోటీ చేయడంపై కీలక వ్యాఖ్యలు
- 'ఘర్ వాపసీ' చట్టసభలకు వర్తించదని స్పష్టీకరణ
- 'ఆయారాం.. గయారాం' పెరుగుతున్నారంటూ వ్యాఖ్య
- ఉపఎన్నికపై సీఎం నిర్ణయమే ఫైనల్ : దానం నాగేందర్

**కాకతీయ, తెలంగాణ బ్యూరో:** 'ఘర్ వాపసీ' చట్టసభలకు వర్తించదని వ్యాఖ్యానించింది. ఈ సందర్భంగా 'ఆయారాం.. గయారాం'లు పెరుగుతున్నారని వ్యాఖ్యలు చేసింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలని స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు. స్పీకర్ ఆ పిటిషన్లను కొట్టివేయడంతో వారు హైకోర్టును ఆశ్రయించారు. విచారణ అనంతరం హైకోర్టు దానం నాగేందర్‌ను ఎమ్మెల్యేగా అనర్హుడిగా ప్రకటించింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. హైకోర్టు నిర్ణయంలో జోక్యం చేసుకునేందుకు సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించింది.

**బీఆర్ఎస్ సభ్యుడిగా ఉండి కాంగ్రెస్ అభ్యర్థిగా..**

2023 అసెంబ్లీ ఎన్నికల్లో దానం నాగేందర్ బీఆర్ఎస్ తరపున ఖైరతాబాద్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. అనంతరం కాంగ్రెస్‌లో చేరారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా సికింద్రాబాద్ నుంచి పోటీ చేశారు. బీఆర్ఎస్ సభ్యుడిగా కొనసాగుతూ కాంగ్రెస్ తరపున లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయడం స్వచ్ఛందంగా పార్టీ సభ్యత్వాన్ని వదులుకున్నట్లేనని హైకోర్టు పేర్కొంది. రాజ్యాంగంలోని పదో షెడ్యూల్ ప్రకారం అనర్హత వర్తిస్తుందని స్పష్టం చేసింది. ఒక పార్టీ నుంచి శాసనసభ్యుడిగా ఎన్నికైన వ్యక్తి మరో పార్టీ తరపున లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయడంపై రాజ్యాంగపరమైన నిషేధం లేదని దానం నాగేందర్ సుప్రీంకోర్టులో వాదించారు. గతంలో మరో పార్టీ నుంచి పోటీ చేసిన వ్యక్తికి సంబంధించిన తీర్పును ఆధారంగా చేసుకుని తనపై

........(తరువాయి 2లో)

# ఏనుమాములలో జీరో దందా!

- కోల్డ్ స్టోరేజీలే అడ్డా.. వే బ్రిడ్జిలే వేదిక
- మార్కెట్ ఫీజుకు ఎగనామం
- తనిఖీలు ఒకవైపు.. అక్రమ తరలింపు మరోవైపు
- సాక్ష్యాలతో సహా బయటపడ్డ దందా
- బిల్ టు బిల్ పేరుతో 290 బస్తాలు మాయం
- అధికారులకు తెలిసే జరుగుతోందా?




వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయము :: వరంగల్
తేదీ : 10.09.2026

తనిఖీలు జరుగుతున్నా.. జీరో దందా మాత్రం జోరుగా! ఏనుమాముల మార్కెట్ పరిధిలో కోల్డ్ స్టోరేజీలే అడ్డాలుగా, ప్రైవేటు వే బ్రిడ్జిలే వేదికలుగా మిర్చి బస్తాల అక్రమ లావాదేవీలు సాగుతున్నాయన్న ఆరోపణలకు తాజాగా వెలుగులోకి వచ్చిన వివరాలు బలం చేకూరుస్తున్నాయి. ఓవైపు ప్రభుత్వం ప్రత్యేక బృందాలతో తనిఖీలు చేయిస్తుండగానే.. మరోవైపు మార్కెట్ పట్టీలు లేకుండా వందలాది బస్తాలను వే బ్రిడ్జిల వద్ద తూకం వేసి తరలిస్తున్నట్లు సమాచారం. ఈనెల 10న 190 బస్తాలకు తక్కువ ధర చూపించారన్న ఆరోపణలతోపాటు.. 15న ఏకంగా 290 బస్తాలను 'బిల్ టు బిల్' పేరుతో మార్కెట్ పట్టీలు లేకుండా తరలించినట్లు తెలుస్తోంది. మార్కెట్ రికార్డులు, కోల్డ్ స్టోరేజీ స్టాక్, వే బ్రిడ్జి స్లిప్పులు సరిపోలిస్తే అసలు లెక్క తేలే అవకాశం ఉన్నా.. ఇంత బహిరంగంగా దందా సాగుతుంటే అధికారులకు తెలియదా? తెలిసీ చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారా? అన్న ప్రశ్నలు రైతుల్లో వ్యక్తమవుతున్నాయి. - కాకతీయ,వరంగల్ ప్రతినిధి

3

## సింగరేణి ఉత్పత్తి పతనానికి కాంగ్రెస్సే కారణం

- 70.02 నుంచి 58 మిలియన్ టన్నులకు ఉత్పత్తి పడిపోయింది
- 72 మిలియన్ టన్నుల లక్ష్యానికి 14 మిలియన్ టన్నుల గండి
- బొగ్గు కొరతతో విద్యుత్ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టారు
- రూ.1,600 కోట్ల విలువైన బొగ్గు ఏమైందో చెప్పాలి
- విజిలెన్స్ నివేదికను ఎందుకు తొక్కిపెట్టారు
- 7 రోజుల్లో సింగరేణి యాజమాన్యం సమాధానం ఇవ్వాలి
- ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్



2

## సింగరేణి సంక్షోభానికి కాంగ్రెస్‌దే బాధ్యత

- కరెంటు కోతలపై సింగరేణి భవన్ వద్ద బీఆర్ఎస్ ధర్నా
- థర్మల్ ప్లాంట్లకు బొగ్గు సరఫరా తగ్గిపోయింది
- సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం భారీగా బకాయిలు
- కేసీఆర్ పాలనలో 24 గంటల కరెంటు.. ఇప్పుడు కోతలే
- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్



3

## 2030 నాటికి జీరో పావర్టీ..

- 2033 నాటికి అభివృద్ధి చెందిన తెలంగాణ
- పేదరిక నిర్మూలనకు ప్రత్యేక కార్యాచరణ
- అభివృద్ధి ప్రణాళికకు ప్రత్యేక పీఎంయూ
- జిల్లాల వారీగా అభివృద్ధి ప్రణాళికలు
- 7 రంగాల్లో గ్రోత్ ల్యాబ్స్ ఏర్పాటు
- ప్రభుత్వం–జీఎఫ్ఎస్‌టీ భాగస్వామ్యానికి ప్రతిపాదన
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వ్యాఖ్యలు



**కాకతీయ, తెలంగాణ బ్యూరో :** తెలంగాణను 2030 నాటికి పేదరిక రహిత రాష్ట్రంగా, 2033 నాటికి అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థ కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో అభివృద్ధి కార్యాచరణకు వేగం పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్ర దీర్ఘకాలిక ఆర్థిక, సామాజిక అభివృద్ధి లక్ష్యాల సాధనపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన గురువారం ఉన్నతస్థాయి సమావేశం జరిగింది. ఆర్థిక, ప్రణాళిక శాఖల కార్యదర్శులు, ఉన్నతాధికారులతో పాటు జీఎఫ్ఎస్‌టీ ప్రతినిధులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రణాళికా సంఘం

........(తరువాయి 2లో)




2

## యూపీఐపై ఎండీఆర్ భారం

- లావాదేవీలపై ప్రభావం స్వల్పమే
- రూ.2 వేలపైనే ఎండీఆర్.. 96 శాతం లావాదేవీలకు మినహాయింపు
- మొత్తం విలువలో 10 శాతానికే ఛార్జీల ప్రభావం
- రూ.75 వేల లావాదేవీపై గరిష్ఠంగా రూ.300
- రూ.1,000 కోట్ల టర్నోవర్ వ్యాపారాల నుంచే 80 శాతం వసూళ్లు
- ఎండీఆర్‌లో 5 శాతం ప్రత్యేక నిధికి మళ్లింపు
- ఎన్‌పీసీఐ సీఈఓ దిలీప్ ఆస్బే

# సూపర్ ఎల్‌నినో ముప్పు



## 4.51 లక్షల మరణాల అంచనా

- వచ్చే నెలల్లో ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ఎండలు
- 2026 సెప్టెంబర్–2027 ఫిబ్రవరిలో 2.39 లక్షల మృతులు
- భారత్‌లో 15,800 మంది వరకు మృత్యువాత
- నైజీరియాలో అత్యధిక మరణాల అంచనా
- సాధారణం కంటే 44 శాతం అధిక వేడి రోజులు
- ముందస్తు చర్యలతో ప్రాణనష్టం తగ్గించే అవకాశం

**కాకతీయ,తెలంగాణ బ్యూరో :** ప్రపంచాన్ని మరోసారి తీవ్ర వేడి ముప్పు వెంటాడుతోందా? ఈ ఏడాది బలంగా మారిన సూపర్ ఎల్‌నినో ప్రభావంపై క్లైమేట్ ఇంపాక్ట్ ల్యాబ్ నివేదిక ఆందోళన కలిగిస్తోంది. 2026 జూన్ నుంచి 2027 ఫిబ్రవరి వరకు ఎల్‌నినో ప్రభావంతో ప్రపంచవ్యాప్తంగా వేడి కారణంగా సుమారు 4.51 లక్షల మంది మరణించే అవకాశం ఉందని నివేదిక అంచనా వేసింది. అయితే ఇది కచ్చితమైన సంఖ్య కాదని, వాతావరణ పరిస్థితుల్లో మార్పులను బట్టి అంచనాలు మారవచ్చని పరిశోధకులు స్పష్టం చేశారు. 2026 సెప్టెంబర్ నుంచి 2027 ఫిబ్రవరి వరకు ఆరు నెలల్లోనే ప్రపంచవ్యాప్తంగా సుమారు 2.39 లక్షల మంది వేడి కారణంగా మరణించే అవకాశం ఉందని నివేదిక పేర్కొంది. ఎల్‌నినో ప్రభావం వచ్చే ఏడాది వేసవి వరకు కొనసాగితే మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని హెచ్చరించింది. సాధారణ సంవత్సరాలతో పోలిస్తే ప్రపంచవ్యాప్తంగా అత్యంత వేడి రోజులు 44 శాతం పెరిగే అవకాశం ఉందని తెలిపింది.

**భారత్‌లో 15,800 మంది?**

ఎల్‌నినో ప్రభావం భారత్‌పైనా పడే అవకాశం ఉందని నివేదిక అంచనా వేసింది. సెప్టెంబర్ నుంచి ఫిబ్రవరి వరకు దేశంలో సుమారు 15,800 మంది వేడి కారణంగా మరణించే అవకాశం ఉందని పేర్కొంది. ఇందులో డిసెంబర్ నుంచి ఫిబ్రవరి మధ్య సుమారు 7,400 మంది మృత్యువాత పడే అవకాశం ఉందని తెలిపింది. మార్చి తర్వాత భారతదేశంలో ఎండాకాలం తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో అప్పటికీ ఎల్‌నినో కొనసాగితే మరణాల సంఖ్య పెరిగే అవకాశం ఉందని పరిశోధకులు పేర్కొన్నారు. వేడి కారణంగా అత్యధిక అదనపు మరణాలు సంభవించే దేశాల జాబితాలో నైజీరియా ముందున్నట్లు నివేదిక అంచనా వేసింది. నైజీరియాలో 31,400, ఇండోనేసియాలో 19,300, సూడాన్‌లో 17,500, భారత్‌లో 15,800, బ్రెజిల్‌లో 13,300 వరకు మరణాలు సంభవించే అవకాశం ఉందని పేర్కొంది. నైజీరియా, సూడాన్, నైజర్, చాద్ దేశాల్లో కలిపి సుమారు 66,800 అదనపు మరణాలు సంభవించే అవకాశం ఉందని తెలిపింది.

**ఇంతకీ సూపర్ ఎల్‌నినో అంటే?**

పసిఫిక్ సముద్రంలో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయి కంటే గణనీయంగా పెరిగినప్పుడు ఎల్‌నినో ఏర్పడుతుంది. దీని ప్రభావంతో ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో

........(తరువాయి 2లో)

## బీఆర్ఎస్ పాలనలో విద్యుత్ రంగానికి స్వర్ణయుగం

- విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 7,778 నుంచి 18,567 మెగావాట్లకు
- ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్ వ్యవస్థను భారీగా విస్తరించాం
- గరిష్ఠ డిమాండ్ 6,666 నుంచి 15,497 మెగావాట్లకు పెరిగింది
- కాంగ్రెస్ పాలనలో థర్మల్ ప్లాంట్లకు బొగ్గు సరఫరా నిలిపివేత
- రైతులకు కనీసం 7 గంటల కరెంట్ కూడా ఇవ్వడం లేదు
- ఎత్తిపోతల మోటార్లను నిలిపివేసిన కాంగ్రెస్ ప్రభుత్వం
- మాజీ వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

3

# సింగరేణి ఉత్పత్తి పతనానికి కాంగ్రెస్సే కారణం

- 70.02 నుంచి 58 మిలియన్ టన్నులకు ఉత్పత్తి పడిపోయింది
- 72 మిలియన్ టన్నుల లక్ష్యానికి 14 మిలియన్ టన్నుల గండి
- బొగ్గు కొరతతో విద్యుత్ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టారు
- రూ.1,600 కోట్ల విలువైన బొగ్గు ఏమైందో చెప్పాలి
- విజిలెన్స్ నివేదికను ఎందుకు తొక్కిపెట్టారు
- 7 రోజుల్లో సింగరేణి యాజమాన్యం సమాధానం ఇవ్వాలి
- ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్



**కాకతీయ,తెలంగాణ బ్యూరో:** సింగరేణి బొగ్గు ఉత్పత్తి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో దారుణంగా పడిపోయిందని ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ విమర్శించారు. 2023-24లో 70.02 మిలియన్ టన్నులుగా ఉన్న వార్షిక ఉత్పత్తి 2025-26లో 58 మిలియన్ టన్నులకు పడిపోయిందని, 12.02 మిలియన్ టన్నుల ఉత్పత్తి తగ్గిందని అన్నారు. సింగరేణి అధికారిక గణాంకాల్లోనూ ఈ రెండు సంవత్సరాల ఉత్పత్తి వరుసగా 70.02, 58 మిలియన్ టన్నులుగా నమోదైంది. 2025-26లో 72 మిలియన్ టన్నుల లక్ష్యాన్ని నిర్దేశించగా 58 మిలియన్ టన్నులకే పరిమితం కావడం సంస్థ పనితీరుపై తీవ్ర ప్రశ్నలు లేవనెత్తుతోందని శ్రవణ్ అన్నారు. లక్ష్యానికి సుమారు 81 శాతం మాత్రమే సాధించారని పేర్కొన్నారు. రోజువారీ ఉత్పత్తి కూడా లక్ష్యానికి తగ్గిందని విమర్శించారు.

**విద్యుత్ రంగంపై ప్రభావం**

సింగరేణిలో ఉత్పత్తి తగ్గడంతో విద్యుత్ రంగంపై ఒత్తిడి పెరుగుతోందని దాసోజు శ్రవణ్ అన్నారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తామని చెప్పి సరఫరా విషయంలో ఇబ్బందులు సృష్టిస్తున్నారని విమర్శించారు. విద్యుత్ కోతల కారణంగా పరిశ్రమలు జనరేటర్లపై ఆధారపడే పరిస్థితి ఏర్పడుతోందని, చిన్న పరిశ్రమలపై ప్రభావం పడుతోందని అన్నారు. తెలంగాణ విద్యుత్ ప్లాంట్లకు నాసిరకం బొగ్గు సరఫరా చేస్తూ, పొరుగు రాష్ట్రాలకు నాణ్యమైన బొగ్గును తరలించారనే అంశంపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని శ్రవణ్ డిమాండ్ చేశారు. నాసిరకం బొగ్గు కారణంగా ఖజానాకు భారీ నష్టం వాటిల్లిందని ఆరోపించారు. రూ.1,600 కోట్ల విలువైన 40 లక్షల టన్నుల బొగ్గు వ్యవహారంపై 11 వారాలుగా విజిలెన్స్ విచారణ నివేదికను ఎందుకు వెల్లడించలేదని ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రిని ప్రశ్నించారు.

**7 రోజుల్లో సమాధానం ఇవ్వాలి**

సింగరేణి ఉత్పత్తి తగ్గుదల, బొగ్గు సరఫరా, విజిలెన్స్ విచారణ, విద్యుత్ రంగంపై ప్రభావం వంటి అంశాలపై సింగరేణి సీఎండీ 7 రోజుల్లో రాతపూర్వక సమాధానం ఇవ్వాలని దాసోజు శ్రవణ్ డిమాండ్ చేశారు. సమాధానం ఇవ్వకపోతే శాసనసభ, సీఏజీ, న్యాయస్థానాల ద్వారా అంశాన్ని తేల్చుకుంటామని హెచ్చరించారు. సింగరేణి అధికారిక గణాంకాల ప్రకారం 2025-26లో ఉత్పత్తి 58 మిలియన్ టన్నులుగా నమోదైనప్పటికీ, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సెప్టెంబర్ 17 వరకు ఉత్పత్తి గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే తగ్గినట్లు జాతీయ బొగ్గు పోర్టల్ గణాంకాలు చూపిస్తున్నాయి.

## 2030 నాటికి జీరో పావర్టీ..



**(మొదటిపేజీ తరువాయి)**

(టీఎస్‌డీపీఎస్)ను బలోపేతం చేయాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా ప్రత్యేక ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్ (పీఎంయూ) ఏర్పాటు చేయనున్నారు. ప్రాధాన్యతా అభివృద్ధి కార్యక్రమాలకు వ్యూహాత్మక ప్రణాళిక, శాఖల మధ్య సమన్వయం, అమలు, పర్యవేక్షణ, పురోగతి వేగవంతం వంటి బాధ్యతలను పీఎంయూ నిర్వహించనుంది.

**2030 నాటికి జీరో పావర్టీ**

రాష్ట్రాన్ని 2030 నాటికి జీరో పావర్టీగా తీర్చిదిద్దేందుకు లక్షిత కార్యక్రమాలను అమలు చేయనున్నారు. పేదరికానికి గురయ్యే కుటుంబాలను గుర్తించి ప్రభుత్వ పథకాలను సమన్వయంతో అమలు చేయడంతో పాటు స్థిరమైన జీవనోపాధి కల్పించడంపై దృష్టి పెట్టనున్నారు. పేదరిక నిర్మూలన కార్యక్రమాల ఫలితాలను కొలిచేందుకు ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు. 2033 నాటికి అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దేందుకు కేంద్రీకృత అభివృద్ధి వ్యూహాన్ని రూపొందించనున్నారు. రాష్ట్ర బలాలను సమర్థంగా వినియోగించుకోవడంతో పాటు పెట్టుబడులు, ఆవిష్కరణలు, ఉపాధి, సమ్మిళిత అభివృద్ధికి కొత్త అవకాశాలను అందిపుచ్చుకునేలా కార్యాచరణ రూపొందించనున్నారు. వివిధ రంగాల్లో నిపుణులు, కన్సల్టెంట్ల సేవలను వినియోగించుకోవాలని నిర్ణయించారు. రాష్ట్రస్థాయి లక్ష్యాలను జిల్లాల స్థాయిలో కొలిచే ఫలితాలుగా మార్చేందుకు సమగ్ర జిల్లా అభివృద్ధి ప్రణాళికలను రూపొందించాలని భట్టి విక్రమార్క సూచించారు. డేటా ఆధారిత డ్యాష్‌బోర్డులు, స్పష్టమైన కీలక పనితీరు సూచికలు, కొలిచే వీలున్న ఫలితాలు, బడ్జెట్ అనుసంధానంతో ప్రణాళికలు ఉండేలా చర్యలు తీసుకోనున్నారు.

**7 రంగాల్లో గ్రోత్ ల్యాబ్స్**

ప్రభుత్వ శాఖలు, నిపుణులు, పరిశ్రమలు, విద్యా సంస్థలు, అభివృద్ధి సంస్థలను ఒకే వేదికపైకి తీసుకొచ్చేందుకు 7 సెక్టోరల్ గ్రోత్ ల్యాబ్స్ ఏర్పాటు చేయనున్నారు. పేదరిక నిర్మూలన, మౌలిక వసతులు-లాజిస్టిక్స్, ఆరోగ్యం, పర్యాటకం, పశుసంపద-ఆక్వాకల్చర్, పట్టణీకరణ, అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థ అంశాలపై ఇవి దృష్టి సారించనున్నాయి. వ్యూహాత్మక ప్రణాళిక, డేటా ఆధారిత నిర్ణయాలు, సాంకేతిక పరిజ్ఞానం, సామర్థ్య నిర్మాణం, పర్యవేక్షణ, అభివృద్ధి కార్యక్రమాల అమలుకు తెలంగాణ ప్రభుత్వం-జీఎఫ్ఎస్‌టీ మధ్య అవగాహన ఒప్పందం కుదుర్చుకునే ప్రతిపాదనను సిద్ధం చేయాలని నిర్ణయించారు. ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్‌కుమార్ సుల్తానియా, ఆర్థిక ప్రణాళిక శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# సిరిసిల్ల బిడ్డ అక్షర.. జాతీయ క్రికెట్‌కు పయనం

- పేదరికాన్ని అధిగమించి తెలంగాణ అండర్-19 జట్టులో చోటు
- ప్రభుత్వ పాఠశాల నుంచి రాష్ట్ర జట్టుకు ఎంపిక
- జమ్మూ కాశ్మీర్‌లో తెలంగాణ తరపున బరిలోకి
- ప్రతిభకు ప్రభుత్వం అండగా నిలవాలని పిలుపు
- గ్రామీణ క్రీడా ప్రతిభకు అక్షర స్ఫూర్తి
- తెలంగాణ ఉద్యమకారుల రాజన్న సిరిసిల్ల జిల్లా జేఏసీ చైర్మన్ గజ్జెల దేవరాజ్






**కాకతీయ, సిరిసిల్ల:** పేదరికాన్ని అధిగమించి ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటూ క్రికెట్‌పై పట్టుదలతో సాధన చేసిన మల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన బత్తుల అక్షర తెలంగాణ అండర్19 క్రికెట్ జట్టుకు ఎంపికైంది. త్వరలో జమ్మూ కాశ్మీర్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో తెలంగాణ తరపున బరిలోకి దిగనుంది. అక్షర 2025లో ఖమ్మంలో, 2026లో సంగారెడ్డిలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ చాటింది. తొలుత కరీంనగర్ జిల్లా అండర్19 జట్టుకు ఎంపికైన ఆమె, తాజాగా తెలంగాణ రాష్ట్ర అండర్19 జట్టులో స్థానం సంపాదించింది. సిరిసిల్ల ప్రభుత్వ పాఠశాల పీఈటీ డేవిడ్ పర్యవేక్షణలో శిక్షణ పొందింది. తెలంగాణ ఉద్యమకారుల రాజన్న సిరిసిల్ల జిల్లా జేఏసీ చైర్మన్ గజ్జెల దేవరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అభినందన సభలో అక్షరను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామీణ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటూ జాతీయ స్థాయికి ఎంపిక కావడం సిరిసిల్ల జిల్లాకు గర్వకారణమని దేవరాజ్ అన్నారు. అక్షరకు తనవంతుగా క్రికెట్ కిట్ అందిస్తానని తెలిపారు.

**ప్రభుత్వ సహకారం అవసరం**

జాతీయ స్థాయి పోటీలకు క్రీడా సామగ్రి, శిక్షణ, ప్రయాణ ఖర్చులు అవసరమని, ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం అక్షరకు ఆర్థిక, క్రీడా ప్రోత్సాహం అందించాలని దేవరాజ్ కోరారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులకు సరైన సమయంలో సహకారం అందిస్తే ఉన్నత స్థాయికి ఎదగగలరని అన్నారు. అక్షర విజయం గ్రామీణ క్రీడా ప్రతిభకు స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు, క్రీడాభిమానులు పాల్గొని అక్షరకు అభినందనలు తెలిపారు.

## సూపర్ ఎల్‌నినో ముప్పు



**(మొదటిపేజీ తరువాయి)**

వర్షపాతం, ఉష్ణోగ్రతల్లో మార్పులు చోటుచేసుకుంటాయి. సముద్ర ఉష్ణోగ్రతలు అసాధారణ స్థాయిలో పెరిగిన బలమైన ఎల్‌నినో పరిస్థితిని సూపర్ ఎల్‌నినోగా పేర్కొంటారు. ప్రస్తుత ఎల్‌నినో ప్రభావం బలంగా ఉందని పరిశోధకులు చెబుతున్నారు. వాతావరణ మార్పుల కారణంగా ఇప్పటికే భూమి వేడెక్కుతున్న నేపథ్యంలో ఎల్‌నినో ప్రభావంతో కొన్ని ప్రాంతాల్లో తీవ్రమైన వేడి, వర్షాభావం, అడవుల్లో మంటలు, భారీ వర్షాలు, వరదలు పెరిగే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వేడి ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ముందస్తు హెచ్చరికలు, చల్లదనం కేంద్రాలు, తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని క్లైమేట్ ఇంపాక్ట్ ల్యాబ్ సూచించింది. వృద్ధులు, చిన్నారులు, అనారోగ్యంతో ఉన్నవారు, ఎండలో పనిచేసే కార్మికులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని పేర్కొంది. ఆసుపత్రుల్లోనూ ముందస్తు ఏర్పాట్లు చేయాలని సూచించింది.

# యూపీఐపై ఎండీఆర్ భారం

- లావాదేవీలపై ప్రభావం స్వల్పమే
- రూ.2 వేలపైనే ఎండీఆర్.. 96 శాతం లావాదేవీలకు మినహాయింపు
- మొత్తం విలువలో 10 శాతానికే ఛార్జీల ప్రభావం
- రూ.75 వేల లావాదేవీపై గరిష్ఠంగా రూ.300
- రూ.1,000 కోట్ల టర్నోవర్ వ్యాపారాల నుంచే 80 శాతం వసూళ్లు
- ఎండీఆర్‌లో 5 శాతం ప్రత్యేక నిధికి మళ్లింపు
- ఎన్‌పీసీఐ సీఈఓ దిలీప్ ఆస్బే




**కాకతీయ, హైదరాబాద్ :** యూపీఐ లావాదేవీలపై కొత్తగా అమల్లోకి రానున్న మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) వల్ల లావాదేవీల పరిమాణం, విలువపై పెద్దగా ప్రభావం ఉండకపోవచ్చని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) సీఈఓ దిలీప్ ఆస్బే తెలిపారు. మొత్తం యూపీఐ లావాదేవీల విలువలో కేవలం 10 శాతం మేరకే ఎండీఆర్ ఛార్జీల ప్రభావం ఉండొచ్చన్నారు. కొత్త విధానం ద్వారా వచ్చే ఆదాయాన్ని తిరిగి డిజిటల్ చెల్లింపుల వ్యవస్థలోనే పెట్టుబడిగా వినియోగిస్తామని చెప్పారు. 13వ ఎస్‌బీఐ బ్యాంకింగ్, ఎకనామిక్స్ కాన్‌క్లేవ్ 2026లో ఆయన ఈ వివరాలు వెల్లడించారు. ఎన్‌పీసీఐ కొత్త నిబంధనల ప్రకారం అక్టోబర్ 15 నుంచి రూ.2,000 దాటిన పర్సన్‌టుమర్చంట్ (పీ2ఎం) యూపీఐ లావాదేవీలపై 0.4 శాతం ఎండీఆర్ వర్తించనుంది. రూ.75,000కు మించిన లావాదేవీలపై ఈ ఛార్జీ గరిష్ఠంగా రూ.300కు పరిమితం చేశారు. రూ.2,000 దాటినప్పటికీ పర్సన్‌టుపర్సన్ (పీ2పీ) లావాదేవీలకు ఈ ఛార్జీ వర్తించదు.

**96 శాతం లావాదేవీలకు ప్రభావం లేదు**

జీరో ఎండీఆర్ పరిధిలోని చిన్న వ్యాపారులకు కూడా మినహాయింపు ఉంటుందని దిలీప్ ఆస్బే తెలిపారు. కొత్త విధానం వల్ల సుమారు 96 శాతం పీ2ఎం లావాదేవీలు ప్రభావితం కాకుండా ఉంటాయని అంచనా వేశారు. రైల్వేలు, టెలికమ్యూనికేషన్స్, ఇన్సూరెన్స్, ఇంధనం, వ్యవసాయ ఉత్పాదకాలు వంటి కొన్ని రంగాల్లో రూ.2,000 దాటిన చెల్లింపులపై ప్రతి లావాదేవీకి రూ.5 చొప్పున ఫ్లాట్ ఎండీఆర్ వర్తించనుంది. సుమారు రూ.1,000 కోట్లకు పైగా వార్షిక టర్నోవర్ కలిగిన వ్యాపారాల నుంచే దాదాపు 80 శాతం ఎండీఆర్ వసూలవుతుందని ఆస్బే వెల్లడించారు. ఇప్పటివరకు క్రెడిట్ కార్డు లావాదేవీలపై ఛార్జీలు చెల్లిస్తున్న వ్యాపారుల నుంచే అధిక మొత్తంలో ఎండీఆర్ వస్తుందని వివరించారు. వ్యాపారులు ఈ భారాన్ని వినియోగదారులపై మోపకుండా వ్యవస్థను రూపొందించాలని అభిప్రాయపడ్డారు.

**3 ఏళ్లలో రూ.3,000 కోట్ల నిధి**

ఎండీఆర్ వసూళ్లలో 5 శాతాన్ని యువ పారిశ్రామికవేత్తలు, మద్దతు అవసరమైన రంగాల కోసం ఏర్పాటు చేసే ప్రత్యేక నిధికి మళ్లించాలని ప్రతిపాదించినట్లు ఆస్బే తెలిపారు. ఎన్‌పీసీఐ, ఆర్‌బీఐ, ఇతర భాగస్వాములతో కలిసి నిధి రూపకల్పనపై పనిచేస్తున్నామని చెప్పారు. 3 ఏళ్లలో ఈ నిధి సుమారు రూ.3,000 కోట్లకు చేరే అవకాశం ఉందన్నారు. దేశంలో దాదాపు 2 కోట్ల మంది వ్యాపారుల వద్ద సౌండ్‌బాక్స్‌లు ఉండగా, మరో 4 కోట్ల మంది వ్యాపారులు కేవలం క్యూఆర్ కోడ్‌లను వినియోగిస్తున్నారని ఆస్బే వివరించారు. ఎండీఆర్ ద్వారా వచ్చే ఆదాయాన్ని సౌండ్‌బాక్స్‌లు, కృత్రిమ మేధ ఆధారిత పరిష్కారాలు వంటి డిజిటల్ చెల్లింపుల సాంకేతికతల్లో తిరిగి పెట్టుబడిగా వినియోగిస్తామని తెలిపారు. మూలధన మార్కెట్ లావాదేవీలపై 0.02 శాతం ఎండీఆర్, గరిష్ఠంగా రూ.300 పరిమితి ఉంటుందని వెల్లడించారు.

## దానంకు సుప్రీంలో షాక్

**(మొదటిపేజీ తరువాయి)**

అనర్హత వేటు వేయడం సరికాదని పేర్కొన్నారు. అయితే ఆయన వాదనలను పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టు హైకోర్టు తీర్పులో జోక్యం చేసుకోలేదు.

**ఖైరతాబాద్ స్థానం ఖాళీ**

దానం నాగేందర్‌పై అనర్హత వేటు నేపథ్యంలో ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీగా ఉన్నట్లు పరిగణించాలని హైకోర్టు ఆదేశించింది. తన ఉత్తర్వుల ప్రతులను అసెంబ్లీ స్పీకర్ కార్యాలయం, కేంద్ర ఎన్నికల సంఘానికి పంపాలని రిజిస్ట్రీని ఆదేశించింది. సుప్రీంకోర్టు కూడా హైకోర్టు తీర్పును సమర్థించడంతో ఖైరతాబాద్ స్థానంపై తదుపరి ఎన్నికల ప్రక్రియకు మార్గం ఏర్పడింది. 'తీర్పును స్వాగతిస్తున్నా'సుప్రీంకోర్టు తీర్పుపై దానం నాగేందర్ స్పందిస్తూ.. సర్వోన్నత న్యాయస్థానం తీర్పును స్వాగతిస్తున్నట్లు తెలిపారు. తనకు ప్రజాక్షేత్రంలో బలం ఉందని చెప్పారు. గతంలో 3 సార్లు గెలిచానని, ఒక ఉపఎన్నికలో 1,600 ఓట్లతో ఓడిపోయానని గుర్తు చేశారు. ప్రస్తుతం పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని, కలిసి పనిచేస్తే తప్పకుండా గెలుస్తామని అన్నారు. ఉపఎన్నికల్లో పోటీపై సీఎం స్పష్టత ఇస్తారని పేర్కొన్నారు.

**ఫిరాయింపులపై మళ్లీ వేడెక్కిన రాజకీయం**

దానం నాగేందర్ కేసులో సుప్రీంకోర్టు తీర్పుతో రాష్ట్రంలో పార్టీ ఫిరాయింపుల అంశం మరోసారి చర్చకు వచ్చింది. ఇప్పటికే ఇతర ఫిరాయింపు ఎమ్మెల్యేలపై కూడా న్యాయపరమైన ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో ఈ తీర్పు ప్రాధాన్యం సంతరించుకుంది. చట్టసభ సభ్యత్వం, పార్టీ మార్పులు, పదో షెడ్యూల్ నిబంధనలపై తదుపరి పరిణామాలపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

## దానం అనర్హతపై బీఆర్ఎస్ పోరాటమే గెలిచింది

**(మొదటిపేజీ తరువాయి)**

చెప్పి మరుసటి రోజే మాట మార్చారని విమర్శించారు. మిగతా 8 మంది ఎమ్మెల్యేలపై కూడా చర్యలు తప్పవని, ఆయా నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు వచ్చే అవకాశం ఉందని అన్నారు. ఖైరతాబాద్‌లో కాంగ్రెస్ ఓడిపోతుందనే భయంతోనే దానం నాగేందర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారని కౌశిక్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ తీర్పు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీకి కూడా చెంపపెట్టు లాంటిదేనని అన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఇక జీవితంలో వార్డు మెంబర్లుగా కూడా గెలవరని వ్యాఖ్యానించారు. గణేశ్ నిమజ్జనానికి కనీస నీటి వసతులు కూడా కల్పించలేని అసమర్థ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని విమర్శించారు. హుజూరాబాద్‌లో నిమజ్జనం కోసం నీటి వసతి కల్పించాలని మంత్రి నుంచి కార్యదర్శి వరకు కోరినా స్పందన లేదన్నారు. విగ్రహాలను ముక్కలు చేసి నిమజ్జనం చేయడం బాధాకరమన్నారు. హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ తన నోరు అదుపులో పెట్టుకోవాలని కౌశిక్‌రెడ్డి అన్నారు. నిమజ్జనాల సందర్భంగా కేసీఆర్ పాటలు పెట్టడంపై ఆంక్షలు విధించడానికి సజ్జనార్ ఎవరు అని ప్రశ్నించారు. సజ్జనార్ కాంగ్రెస్ కండువా కప్పుకున్నారా అని నిలదీశారు. తాము అధికారంలోకి వస్తే సజ్జనార్‌ను ఎక్కడున్నా వదిలిపెట్టబోమని, తాట తీస్తామని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కయ్యాయని కౌశిక్‌రెడ్డి విమర్శించారు. తీర్పు అనంతరం చిల్లర, బ్రోకర్ రాజకీయ నాయకులు చేసిన వ్యాఖ్యలను కోర్టు సీరియస్‌గా తీసుకోవాలని కోరారు. నిరుద్యోగులు కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా పనిచేస్తారని అన్నారు.

## లంచాల నిలయంగా ఏటూరునాగారం ఆసుపత్రి

- వైద్య సేవల పేరుతో వసూళ్ల ఆరోపణలు
- సర్టిఫికెట్లకూ డబ్బులు వసూలు చేస్తున్నారా?
- ఎస్ఎఫ్ఐ ములుగు జిల్లా కార్యదర్శి టి.ఎల్. రవి డిమాండ్



**కాకతీయ, ఏటూరునాగారం :** ఏజెన్సీ ప్రాంతంలోని పేద, గిరిజనులకు ఉచిత వైద్య సేవలు అందించాల్సిన ఏటూరునాగారం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో డబ్బులు వసూలు చేస్తున్నారనే ఫిర్యాదులు వస్తున్నాయని ఎస్ఎఫ్ఐ ములుగు జిల్లా కార్యదర్శి టి.ఎల్. రవి తెలిపారు. ఆరోపణలపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఐదారు మండలాల నుంచి ప్రతిరోజూ వందలాది మంది పేదలు, గిరిజనులు ఆసుపత్రికి వస్తుంటారని, ప్రభుత్వ సేవలకు కూడా డబ్బులు చెల్లించాల్సి వస్తే వారిపై అదనపు ఆర్థిక భారం పడుతుందని అన్నారు. వైద్య సేవలతో పాటు జనన ధ్రువీకరణ పత్రాలు వంటి ఇతర సేవల విషయంలోనూ డబ్బులు వసూలు చేస్తున్నారనే ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తేవాలని, ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని రవి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు జాగటి రవితేజ, జిల్లా ఉపాధ్యక్షుడు కోగిల బాలు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలు,నాయకులకు అండగా ఉంటాం

**టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి**



**కాకతీయ,రాయపర్తి :** కష్టపడి పనిచేసే కార్యకర్తలు ,నాయకులకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కొలన్ పల్లి గ్రామానికి చెందిన టి.కృష్ణమాచార్యులు ,సూర్య తండాకు చెందిన హామ్యా నాయక్ లను ఆమె పరామర్శించారు.ఇటీవల ఆసుపత్రిలో చికిత్స పొంది,ప్రస్తుతం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఇద్దరు నాయకుల స్వగృహాలకు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ప్రస్తుతం కోలుకుంటున్న తీరుపై ఆరా తీసి,ధైర్యంగా ఉండాలని సూచించారు.ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ...పార్టీ బలోపేతానికి కృషి చేసిన నేతలకు కష్టకాలంలో ఎల్లప్పుడూ అండగా ఉంటామని అన్నారు. ఇద్దరు నేతలు త్వరితగతిన పూర్తి ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు.వైద్య సహాయంతో పాటు పార్టీ పరంగా,వ్యక్తిగతంగా అన్ని వేళలా పూర్తి సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి,చెవ్వు కాశీనాథం,రాయిని యాకన్న,బన్షా నాయక్,కృష్ణారెడ్డి, గోవర్ధన్ రెడ్డి,మాచర్ల ప్రభాకర్,వనజారాణి,పీరని ప్రవీణ్ పాల్గొన్నారు.

## మామునూరు విమానాశ్రయానికి పాపన్న గౌడ్ పేరు పెట్టాలి

**ఇనుగుర్తి మండల గౌడ యువజన సంఘం అధ్యక్షులు మద్దెల సుధాకర్ గౌడ్**



**కాకతీయ, ఇనుగుర్తి :** వరంగల్‌లోని మామునూరు విమానాశ్రయానికి తగిన పేరును సూచించాలని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ప్రజలను కోరిన నేపథ్యంలో, ఉమ్మడి వరంగల్ ప్రాంత చారిత్రక వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరును విమానాశ్రయానికి పెట్టాలని ఇనుగుర్తి మండల గౌడ యువజన సంఘం అధ్యక్షులు మద్దెల సుధాకర్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా గురువారం సుధాకర్ మాట్లాడుతూ.. ఉమ్మడి వరంగల్ జిల్లాకు ఘనమైన చారిత్రక నేపథ్యం ఉందని, కాకతీయుల చారిత్రక వైభవంతో పాటు తెలంగాణ సామాజిక చరిత్రలోనూ ఈ ప్రాంతానికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఈ చారిత్రక ప్రాంతంలో నిర్మిస్తున్న మామునూరు విమానాశ్రయానికి తెలంగాణ వీరుడు సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టడం సముచితమని అన్నారు. సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ చరిత్రలో ప్రముఖ పోరాట యోధుడిగా గుర్తింపు పొందారని, సామాన్య ప్రజల ఆత్మగౌరవం, సమానత్వం కోసం పోరాడిన చారిత్రక వ్యక్తిగా ఆయనకు ప్రత్యేక స్థానం ఉందని పాపన్న గౌడ్ చరిత్రను భవిష్యత్ తరాలకు పరిచయం చేయాల్సిన అవసరం ఉందని, వరంగల్ ప్రాంతానికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురానున్న మామునూరు విమానాశ్రయానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అంతర్జాతీయ విమానాశ్రయం - వరంగల్ గా నామకరణం చేస్తే ఆయన చరిత్రకు తగిన గౌరవం దక్కుతుందని అన్నారు.

# సింగరేణి సంక్షోభానికి కాంగ్రెస్‌దే బాధ్యత

- కరెంటు కోతలపై సింగరేణి భవన్ వద్ద బీఆర్ఎస్ ధర్నా
- థర్మల్ ప్లాంట్లకు బొగ్గు సరఫరా తగ్గిపోయింది
- సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం భారీగా బకాయిలు
- కేసీఆర్ పాలనలో 24 గంటల కరెంటు.. ఇప్పుడు కోతలే
- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

**కాకతీయ, హైదరాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కరెంటు కుట్రలను ప్రజల ముందు బయటపెడతామని మాజీ మంత్రి, టీజీబీకేఎస్ గౌరవ అధ్యక్షుడు కొప్పుల ఈశ్వర్ అన్నారు. తెలంగాణలో తీవ్ర విద్యుత్ కోతలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, పరిశ్రమలకు పవర్ హాలిడే ప్రకటించారని విమర్శించారు. రాబోయే యాసంగి, వేసవి పంటలకు కూడా పూర్తిస్థాయిలో విద్యుత్ కోతలు విధించే యోచనలో ప్రభుత్వం ఉందని ఆరోపించారు. థర్మల్ విద్యుత్ ప్లాంట్లకు సింగరేణి నుంచి సరిపడా బొగ్గు సరఫరా కాకపోవడంతో విద్యుత్ ఉత్పత్తి పడిపోయిందని కొప్పుల ఈశ్వర్ అన్నారు. సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం రూ.52,000 కోట్ల నుంచి రూ.60,000 కోట్ల వరకు బకాయిలు చెల్లించాల్సి ఉందని తెలిపారు. బొగ్గు ఉత్పత్తి తగ్గడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమేనని విమర్శించారు. సింగరేణి అధికారిక గణాంకాల ప్రకారం 2023-24లో 70.02 మిలియన్ టన్నులు, 2024-25లో 69.01 మిలియన్ టన్నులు, 2025-26లో 58 మిలియన్ టన్నుల ఉత్పత్తి నమోదైంది.

**24 గంటల విద్యుత్ ఎక్కడ?**

కేసీఆర్ పాలనలో 24 గంటల ఉచిత విద్యుత్ అందించామని, ఇప్పుడు కనీసం 6 గంటలు కూడా కరెంటు రాని పరిస్థితి ఏర్పడిందని కొప్పుల ఈశ్వర్ అన్నారు. విద్యుత్ రంగంలో నెలకొన్న సంక్షోభాన్ని ప్రజలకు వివరించేందుకే పవర్ స్టేషన్లు, సింగరేణి భవన్ వద్ద నిరసనలు చేపట్టామని తెలిపారు. ఎంపీకి వినతిపత్రం అందించి విద్యుత్ కోతలపై ప్రశ్నించినా అధికారులు సరైన సమాధానం ఇవ్వలేకపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొప్పుల ఈశ్వర్ అధ్యక్షతన సింగరేణి హెడ్ఆఫీస్ వద్ద జరిగిన ధర్నాలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద, ఎమ్మెల్సీలు దాసోజు శ్రవణ్, శంభీపూర్ రాజు, మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు, టీజీబీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆపన్నులకు అండగా.. 'నా కలం అక్షర సత్యం ఫౌండేషన్'

- నిరుపేద కుటుంబానికి నిత్యావసర సరుకుల సాయం
- నర్సయ్య కుటుంబానికి పరామర్శ
- 'నా కలం అక్షర సత్యం ఫౌండేషన్' సభ్యుల మానవత్వం



**కాకతీయ, వేములవాడ:** కొలనారావుపేట మండలం వట్టిమల్ల గ్రామానికి చెందిన కొమ్ము నర్సయ్య ఇటీవల మృతి చెందడంతో ఆయన భార్య నర్సవ్వ కుటుంబం విషాదంలో మునిగింది. ఈ నేపథ్యంలో 'నా కలం అక్షర సత్యం ఫౌండేషన్' సభ్యులు కుటుంబానికి అండగా నిలిచారు. ఫౌండేషన్ తరపున 50 కేజీల బియ్యంతో పాటు 10 రకాల నిత్యావసర సరుకులను గ్రామ సర్పంచ్ గుండా వెంకటేష్‌గౌడ్, మానాల ఉపసర్పంచ్ దాసరి అశోక్, గ్యారె శేఖర్, వద్దేపల్లి రాజేందర్ చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం నర్సయ్య కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కష్టకాలంలో నిరుపేద కుటుంబానికి అండగా నిలవడం ద్వారా ఫౌండేషన్ మానవత్వాన్ని చాటుకుంది. ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా ఉంటామని ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొమ్ము దేవరాజు, కొమ్ము రాజు, చెప్పాల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఇది కాంగ్రెస్ ప్రభుత్వమా.. కమిటీల ప్రభుత్వమా?

- ఉద్యోగుల సమస్యలపై కమిటీల పేరుతో కాలయాపన
- పెండింగ్ డీఏలు వెంటనే విడుదల చేయాలి
- పీఆర్సీ అమలు చేసి ఉద్యోగులకు న్యాయం చేయాలి
- సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ అమలు చేయాలి
- ఈహెచ్ఎస్‌ను పూర్తిస్థాయిలో అమలు చేయాలి
- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఏనుగుల రాకేష్‌రెడ్డి




**కాకతీయ, హైదరాబాద్ :** ఉద్యోగులను బాధ్యులను చేసి ప్రజల్లో దోషులుగా చూపేందుకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఏనుగుల రాకేష్‌రెడ్డి విమర్శించారు. ఉద్యోగుల హక్కులపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని, కమిటీల పేరుతో సమస్యలను వాయిదా వేస్తోందని అన్నారు. పెండింగ్ డీఏలు విడుదల చేసి, పీఆర్సీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. డీఏలు చెల్లించాల్సింది, పీఆర్సీ అమలు చేయాల్సింది ప్రభుత్వమేనని రాకేష్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం వాటిని అమలు చేయకుండా ఉద్యోగులు తమ హక్కులు అడిగితే వారినే తప్పుపట్టడం సరికాదన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన డీఏలు, పీఆర్సీ, ఓపీఎస్, ప్రమోషన్ల హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. డీఏల పెండింగ్‌పై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని, పీఆర్సీ అమలుకు స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని కోరారు. సీపీఎస్ సమస్య పరిష్కారానికి మళ్లీ కమిటీ ఏర్పాటు చేయడం కాలయాపనకే దారితీస్తుందని రాకేష్‌రెడ్డి అన్నారు. ఉద్యోగ సంఘాలు సమస్యలను ప్రస్తావిస్తే కమిటీలు వేయడం కాకుండా కాలపరిమితితో పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ అమలు చేయాలని కోరారు.

**ఈహెచ్ఎస్‌పై స్పష్టత ఇవ్వాలి**

ఉద్యోగుల వేతనాల నుంచి ఈహెచ్ఎస్ కోసం మొత్తాలు కట్ చేస్తున్నప్పటికీ వైద్య సేవలు పూర్తిస్థాయిలో అందుబాటులో లేవని రాకేష్‌రెడ్డి విమర్శించారు. ఉద్యోగుల నుంచి ఇప్పటివరకు కట్ చేసిన మొత్తాల వినియోగంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని, ఈహెచ్ఎస్‌ను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. రిటైర్డ్ ఉద్యోగులకు రావాల్సిన పెన్షన్, గ్రాట్యుటీ, ఇతర బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది, మున్సిపల్ కార్మికులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, హోంగార్డులు, 104, 108 సిబ్బంది, ఆర్పీలు, వీవోఏల సమస్యలను పరిష్కరించాలని రాకేష్‌రెడ్డి కోరారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పీఆర్సీ, డీఏలు, ఓపీఎస్, ఈహెచ్ఎస్, రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు, చిరు ఉద్యోగుల వేతనాలపై ప్రభుత్వం స్పష్టమైన టైమ్‌లైన్ ప్రకటించాలని అన్నారు. ఉద్యోగులు ప్రభుత్వానికి వ్యతిరేకులు కాదని, ప్రభుత్వ వ్యవస్థలో భాగమని రాకేష్‌రెడ్డి అన్నారు. వారి సమస్యలను కమిటీలతో, వాయిదాలతో కాకుండా చర్చల ద్వారా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, రిటైర్డ్ ఉద్యోగుల తరపున బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటుందని స్పష్టం చేశారు.

# రోడ్డుపై బిల్డింగ్ నిర్మాణం



- రోడ్డును కబ్జా చేస్తూ కన్‌స్ట్రక్షన్
- అక్రమ నిర్మాణంపై చూసి చూడనట్లుగా జీడబ్ల్యూఎంసీ టౌన్ ప్లానింగ్
- అధికారుల అండతోనే రెచ్చిపోతున్న బిల్డర్లు
- ఉర్సుగుట్ట శ్రీలక్ష్మి కార్ జోన్ పక్కన భవంతి
- 30 అడుగుల రోడ్డును మింగేసిన నిర్మాణం

**కాకతీయ, వరంగల్ ప్రతినిధి :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జీడబ్ల్యూఎంసీ) పరిధిలో అక్రమ నిర్మాణాలు రోజురోజుకూ శృతి మించుతున్నాయి. మాస్టర్ ప్లాన్, నిబంధనలు, జీవోలు అన్నీ తుంగలో తొక్కుతూ కొందరు నిర్మాణదారులు యథేచ్ఛగా వ్యవహరిస్తున్నారు. నగరం నడిబొడ్డున, అధికారుల కళ్లెదుటే అక్రమ కట్టడాలు పుట్టుకొస్తున్నా పట్టించుకునే నాథుడే లేకపోవడం విస్మయానికి గురిచేస్తోంది. దీనికి ప్రత్యక్ష నిదర్శనం ఉర్సుగుట్ట సమీపంలోని శ్రీలక్ష్మి కార్ జోన్ పక్కనే జరుగుతున్న భారీ భవన నిర్మాణం. సుమారు 30 అడుగుల వెడల్పు ఉన్న రోడ్డుకు కనీసం అడుగు కూడా సెట్ బ్యాక్ వదలకుండా భవనాన్ని లేపేస్తున్నారు. అసలు రోడ్డు స్థలాన్ని సైతం తమ స్థలంలో కలుపుకుని పిల్లర్లు వేయడం చూసి కాలనీ వాసులు నివ్వెరపోతున్నారు. దీంతో రోడ్డు వెడల్పు సగానికి సగం తగ్గిపోయి, వాహనాలు కూడా వెళ్లలేని దుస్థితి ఏర్పడింది.

**అత్యవసర సేవలకు తీవ్ర ముప్పు**

రోడ్డు ఆక్రమణ వల్ల భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదురవుతాయని కాలనీ వాసులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. అత్యవసర సమయంలో అంబులెన్స్, ఫైర్ ఇంజన్, పోలీసు వాహనాలు కాలనీలోకి రావాలంటేనే కష్టం. ఒకవేళ అగ్నిప్రమాదం జరిగినా, ఎవరికైనా ఆరోగ్యం విషమించినా సహాయం అందేలోపే ప్రాణనష్టం జరిగే ప్రమాదం ఉందని వారు వాపోతున్నారు. "రోడ్డు మాది, ఇష్టం వచ్చినట్టు కట్టుకుంటాం ఆపేదెవరు అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. నగరాభివృద్ధి నిబంధనల ప్రకారం ప్రతి భవనానికి సెట్ బ్యాక్ తప్పనిసరి. దీనివల్ల డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి పైపులైన్లు, విద్యుత్ లైన్లు, రోడ్డు విస్తరణ వంటి ప్రజా మౌలిక వసతులు కల్పించడం సులభమవుతుంది. కానీ ఈ నిర్మాణంలో ఆ స్థలాన్నే మింగేయడంతో భవిష్యత్తులో డ్రైనేజీ కాలువలు ఎక్కడ వేస్తారనే ప్రశ్న తలెత్తుతోంది. ఇప్పటికే వర్షాకాలంలో ఆ వీధి చెరువును తలపిస్తోందని, ఇకపై మురుగునీరు ఇళ్లలోకి వచ్చే పరిస్థితి వస్తుందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

**మామూళ్ల బాగోతమా?**

అసలు విస్మయం కలిగించే అంశం ఏంటంటే, నిర్మాణం పునాది దశ నుంచే టౌన్ ప్లానింగ్ అధికారులు, కార్పొరేషన్ సిబ్బంది పరిశీలించి, నిబంధనలకు విరుద్ధంగా ఉంటే వెంటనే నోటీసు ఇచ్చి నిలిపివేయాలి. సాధారణంగా ఇంటి ముందు చిన్న షెడ్ వేసినా వచ్చి అడ్డుకునే అధికారులు, ఈ భారీ భవనం దాదాపు పైకప్పు దశకు వచ్చే వరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. కొందరు అధికారుల అండదండలతోనే, భారీ మామూళ్ల మతలబుతోనే ఈ అక్రమ నిర్మాణం సాగుతోందా అనే చర్చ కాలనీలో జోరుగా సాగుతోంది. నిబంధనలు పాటించే వారికంటే ఉల్లంఘించే వారికే ప్రాధాన్యం లభిస్తోందనే భావన ప్రజల్లో బలంగా నాటుకుపోతోంది.

**కమిషనర్ జోక్యం చేసుకోవాలి**

ఈ అక్రమ నిర్మాణంపై జీడబ్ల్యూఎంసీ కమిషనర్ వెంటనే జోక్యం చేసుకోవాలని కాలనీ వాసులు కోరుతున్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి, రోడ్డు ఆక్రమణ ఉంటే వెంటనే కూల్చివేత చర్యలు చేపట్టాలని, బాధ్యులైన అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# బీఆర్ఎస్ పాలనలో విద్యుత్ రంగానికి స్వర్ణయుగం

- విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 7,778 నుంచి 18,567 మెగావాట్లకు
- ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్ వ్యవస్థను భారీగా విస్తరించాం
- గరిష్ఠ డిమాండ్ 6,666 నుంచి 15,497 మెగావాట్లకు పెరిగింది
- కాంగ్రెస్ పాలనలో థర్మల్ ప్లాంట్లకు బొగ్గు సరఫరా నిలిపివేత
- రైతులకు కనీసం 7 గంటల కరెంట్ కూడా ఇవ్వడం లేదు
- ఎత్తిపోతల మోటార్లను నిలిపివేసిన కాంగ్రెస్ ప్రభుత్వం
- మాజీ వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

**కాకతీయ, హైదరాబాద్ :** బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ విద్యుత్ రంగానికి స్వర్ణయుగం వచ్చిందని, పటిష్టమైన ప్రణాళికతో విద్యుత్ ఉత్పత్తి, ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్ వ్యవస్థలను విస్తరించి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ, వ్యవసాయం, పరిశ్రమలు, గృహ వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సరఫరా అందించామని మాజీ వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. పదేళ్లలో నిర్మించిన విద్యుత్ వ్యవస్థను కాంగ్రెస్ ప్రభుత్వం మూడేళ్లలో విధ్వంసం చేస్తోందని విమర్శించారు. 2014 జూన్ 2న తెలంగాణ ఏర్పడినప్పుడు రాష్ట్ర విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 7,778 మెగావాట్లు ఉండగా, 2023 నాటికి 18,567 మెగావాట్లకు పెంచామని నిరంజన్‌రెడ్డి తెలిపారు. థర్మల్ విద్యుత్ సామర్థ్యాన్ని 4,426 నుంచి 9,582 మెగావాట్లకు, జల విద్యుత్‌ను 2,158 నుంచి 2,518 మెగావాట్లకు, సౌర విద్యుత్‌ను 74 నుంచి 5,347 మెగావాట్లకు పెంచామని పేర్కొన్నారు. గరిష్ఠ డిమాండ్ 6,666 నుంచి 15,497 మెగావాట్లకు, గరిష్ఠ దినసరి వినియోగం 124 నుంచి 298 మిలియన్ యూనిట్లకు పెరిగిందన్నారు. తలసరి విద్యుత్ వినియోగం 1,196 నుంచి 2,140 యూనిట్లకు చేరిందని తెలిపారు. తెలంగాణ విద్యుత్ రంగానికి సంబంధించిన అధికారిక నియంత్రణ సంస్థ గణాంకాల్లోనూ 2022-23 నాటికి గరిష్ఠ డిమాండ్ 15,497 మెగావాట్లుగా నమోదైంది.

**ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్ విస్తరణ**

విద్యుత్ ట్రాన్స్‌మిషన్ వ్యవస్థను కూడా భారీగా విస్తరించామని నిరంజన్‌రెడ్డి అన్నారు. 400 కేవీ సబ్‌స్టేషన్లను 6 నుంచి 30కు, 220 కేవీ సబ్‌స్టేషన్లను 51 నుంచి 103కు, 132 కేవీ సబ్‌స్టేషన్లను 176 నుంచి 251కు పెంచామని తెలిపారు. ఈహెచ్‌టీ సబ్‌స్టేషన్లు 233 నుంచి 384కు, ఈహెచ్‌టీ లైన్ల పొడవు 16,378 కిలోమీటర్ల నుంచి 28,131 కిలోమీటర్లకు, ట్రాన్స్‌ఫర్మేషన్ సామర్థ్యం 14,973 ఎంవీఏ నుంచి 38,941 ఎంవీఏకు పెంచామని చెప్పారు. 33 కేవీ సబ్‌స్టేషన్లు, పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల సంఖ్యను కూడా గణనీయంగా పెంచామని తెలిపారు. అయితే అధికారిక తెలంగాణ విద్యుత్ నియంత్రణ సంస్థ గణాంకాల్లో 2023 మార్చి నాటికి 400 కేవీ సబ్‌స్టేషన్లు 25, 220 కేవీ సబ్‌స్టేషన్లు 101, 132 కేవీ సబ్‌స్టేషన్లు 250గా నమోదయ్యాయి.

**కాంగ్రెస్ పాలనపై విమర్శలు**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత థర్మల్ విద్యుత్ కేంద్రాలకు అవసరమైన బొగ్గు సరఫరా చేయకుండా వాటిని ప్రైవేట్ సంస్థలకు ధారాదత్తం చేసే కుట్ర చేస్తోందని నిరంజన్‌రెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ పాలనలో పటిష్టమైన ప్రణాళికతో ఏర్పాటు చేసిన విద్యుత్ వ్యవస్థను మూడేళ్లలోనే దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. కనీసం రైతులకు 7 గంటల కరెంట్ కూడా ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. కరెంట్ బిల్లులు చెల్లించాల్సి వస్తుందనే ఉద్దేశంతో ఎత్తిపోతల పథకాల మోటార్లను నిలిపివేశారని విమర్శించారు. రాష్ట్రంలో విద్యుత్ సరఫరా వ్యవస్థను బలోపేతం చేసి వ్యవసాయం, పరిశ్రమలు, గృహ అవసరాలకు నిరంతర విద్యుత్ అందించేలా బీఆర్ఎస్ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని నిరంజన్‌రెడ్డి తెలిపారు. ప్రస్తుతం రైతులు, పరిశ్రమలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలకు కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ రంగంపై ప్రభుత్వం వాస్తవ పరిస్థితులను ప్రజలకు వెల్లడించాలని కోరారు.

# కార్మిక పక్షపాతి వినయ్ భాస్కర్‌పై దాడి దారుణం

- దాడికి పాల్పడ్డ వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి
- మెడికో లీగల్ నివేదిక ఆధారంగా కేసు నమోదు చేయాలి
- ప్రత్యక్ష సాక్షులు, వీడియోలు, ఆధారాలను పరిశీలించాలి
- పోలీస్ కమిషనర్ ప్రత్యేకంగా దృష్టి సారించాలి
- రాజకీయ ఒత్తిళ్లకు తావులేకుండా దర్యాప్తు జరపాలి
- మన తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఇసంపల్లి సంజీవ

**కాకతీయ, హన్మకొండ :** ప్రజా నాయకుడు, కార్మిక పక్షపాతి మాజీ ప్రభుత్వ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యుడు దాస్యం వినయ్ భాస్కర్‌పై జరిగినట్లు పేర్కొంటున్న దాడి ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులుగా తేలిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మన తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఇసంపల్లి సంజీవ కోరారు. ప్రజాప్రతినిధిపై దాడి ఘటనపై పోలీసులు నిష్పక్షపాతంగా దర్యాప్తు చేసి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని అన్నారు. దాస్యం వినయ్ భాస్కర్‌కు వైద్య పరీక్షలు నిర్వహించి, వైద్యుల నివేదికతోపాటు మెడికో లీగల్ నివేదికను పరిగణనలోకి తీసుకుని చట్ట ప్రకారం కేసు నమోదు చేయాలని సంజీవ కోరారు. ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలాలు, అందుబాటులో ఉన్న వీడియోలు, ఇతర ఆధారాలను పరిశీలించి అసలు ఏం జరిగిందో నిర్ధారించాలని సూచించారు.

**కార్మికులతో సుదీర్ఘ అనుబంధం**

కార్మిక వర్గంతో వినయ్ భాస్కర్‌కు సుదీర్ఘ అనుబంధం ఉందని సంజీవ గుర్తు చేశారు. ప్రణయ భాస్కర్ నుంచి 30 ఏళ్లుగా అనేక కార్మిక సంఘాలకు గౌరవ అధ్యక్షుడిగా కొనసాగుతూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకున్న ఆదర్శ నాయకుడిగా వినయ్ భాస్కర్ గుర్తింపు పొందారని అన్నారు. కార్మిక రంగంతో ఆయనకున్న అనుబంధాన్ని గుర్తించి దాడి ఘటనపై సమగ్రంగా విచారణ జరపాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 14 ఏళ్లపాటు ప్రజలు, ఉద్యమకారులు, విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు సుదీర్ఘంగా పోరాడారని సంజీవ గుర్తు చేశారు. మానవ సంబంధాలతో కూడిన పాలన, ప్రజాస్వామ్య విలువలు, చట్టబద్ధ పాలన, శాంతియుత వాతావరణం తెలంగాణ సమాజానికి ఎంతో ముఖ్యమని అన్నారు. ప్రజాప్రతినిధులపై దాడులు జరిగాయని ఫిర్యాదులు రావడం ఆందోళనకరమని పేర్కొన్నారు.

**ఆధారాలు ఉంటే బాధ్యులపై చర్యలు**

వినయ్ భాస్కర్‌పై జరిగినట్లు పేర్కొంటున్న ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి వాస్తవాలను స్పష్టంగా నిర్ధారించాలని సంజీవ కోరారు. విచారణలో ఎవరి ప్రమేయం ఉన్నా ఆధారాలు బయటపడితే వారికి వర్తించే చట్టపరమైన నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తావులేకుండా బాధితుడి వాంగ్మూలం, వైద్య నివేదిక, మెడికో లీగల్ నివేదికతోపాటు అందుబాటులో ఉన్న అన్ని ఆధారాలను పరిగణనలోకి తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో మన తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద శ్రీధర్‌రెడ్డి, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మడికొండ బాబు, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి జిలకర స్వామి, రాష్ట్ర అధికార ప్రతినిధి మామిడాల వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉపాధ్యక్షులు చీకటి కుమార్, గుండా రమేష్, పసునూరి బాబు, నాయకులు భానోతు శంకర్‌నాయక్, కందికొండ చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.



# ఆర్థిక సమస్యలతో రైతు ఆత్మహత్య

- గడ్డి మందు తాగి చికిత్స పొందుతూ మృతి
- ఎంజీఎం నుంచి ఏకశిల ఆసుపత్రికి తరలింపు
- గీసుగొండ సీఐ డి.విశ్వేశ్వర్



**కాకతీయ, గీసుగొండ :** ఆర్థిక, వ్యక్తిగత సమస్యలతో మనస్తాపానికి గురైన రైతు గడ్డిమందు తాగి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన వంచనగిరిలో చోటుచేసుకుంది. సీఐ డి.విశ్వేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం.. వంచనగిరికి చెందిన ఎడ్డె రవికుమార్ (42) వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. కొంతకాలంగా ఆర్థిక, వ్యక్తిగత సమస్యలతో తీవ్ర మనస్తాపానికి గురవుతున్నాడు. ఈ క్రమంలో ఈనెల 20న ఉదయం 10.30 గంటల సమయంలో గ్రామంలోని బతుకమ్మ గద్ద సమీపంలో పారాక్వాట్ గడ్డిమందు సేవించాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం హనుమకొండలోని ఏకశిల ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ గురువారం ఉదయం 11 గంటల సమయంలో రవికుమార్ మృతి చెందాడు. తన భర్త మరణంపై ఎలాంటి అనుమానం లేదని, ఆర్థిక, వ్యక్తిగత సమస్యల కారణంగానే ఆత్మహత్య చేసుకున్నట్లు మృతుడి భార్య ఎడ్డె సుమలత పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ డి.విశ్వేశ్వర్ తెలిపారు.

# ఏనుమాములలో జీరో దందా!

- కోల్డ్ స్టోరేజీలే అడ్డా.. వే బ్రిడ్జిలే వేదిక
- మార్కెట్ ఫీజుకు ఎగనామం
- తనిఖీలు ఒకవైపు.. అక్రమ తరలింపు మరోవైపు
- సాక్ష్యాలతో సహా బయటపడ్డ దందా
- బిల్ టు బిల్ పేరుతో 290 బస్తాలు మాయం
- అధికారులకు తెలిసే జరుగుతోందా?

**కాకతీయ, వరంగల్ ప్రతినిధి :** ఏనుమాముల మార్కెట్ యార్డ్ లో పరిస్థితి చూస్తుంటే "భయం లేని కోడి బజార్లోనే గుడ్డు పెట్టింది" అన్న సామెత గుర్తుకు వస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ఆరు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి కోల్డ్ స్టోరేజీలలో తనిఖీలు చేయిస్తుంటే, ఇక్కడి వ్యాపారులు మాత్రం అధికారుల కళ్ల ముందే "జీరో లేకపోతే ఆర్ డి తగ్గేదేలే" అన్నట్లుగా బరితెగించి వ్యవహరిస్తున్నారు. గత నెల 14న కరీంనగర్ నుంచి వచ్చిన ప్రత్యేక బృందం ఏనుమాముల పరిధిలోని కోల్డ్ స్టోరేజీలలో తూతూ మంత్రంగా తనిఖీలు జరిపారు. ఓ పక్క అధికారులు స్టోరేజీల్లో రికార్డులు వెతుకుతుండగానే, మరోవైపు వందలాది మిర్చి బస్తాలను గుట్టుచప్పుడు కాకుండా బయటకు తరలించి, ప్రైవేటు వే బ్రిడ్జిల వద్ద తూకం వేసి సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. దీన్ని బట్టి చూస్తే ఈ జీరో దందా అధికారులకు తెలిసే జరుగుతుందా? అనే అనుమానాలు రైతుల్లో రేకెత్తుతున్నాయి.

**సాక్ష్యాలతో సహా బయటపడ్డ దందా..**

ఈ అక్రమ దందాకు సంబంధించి స్పష్టమైన ఉదాహరణలు కూడా వెలుగులోకి వచ్చాయి. ఈనెల 10వ తేదీన అక్షయ కోల్డ్ స్టోరేజ్ లో ఓ రైతు పేరిట నిల్వ ఉన్న వండర్ హార్ట్ రకానికి చెందిన మొత్తం 190 బస్తాలను (85+105) దాడువాయి నెం.62, హెచ్ స్పైసెస్ ద్వారా ఓ వ్యాపార సంస్థ కొనుగోలు చేసింది. ఆరోజు మార్కెట్ లో వండర్ హార్ట్ అసలు ధర రూ.33,400 పలకగా, ఈ 190 బస్తాలకు మాత్రం కేవలం రూ.14,500 (85 బస్తాలకు), రూ.15,000 (105 బస్తాలకు) చొప్పున తక్కువ ధరకు ఆర్ డీ పెట్టినట్లు విశ్వసనీయ సమాచారం. అంటే దాదాపు సగం ధరకు ఆర్ డీ చూపించి మార్కెట్ ఫీజును ఎగవేసినట్లు స్పష్టమవుతోంది. మరో ఘటనలో ఓ ఖరీదుదారుడు 53 మిర్చి బస్తాలను జీరో చేయాలని దాడువాయిని కోరగా, ఆ దాడువాయి అధికారుల బృందం తనిఖీలు చేస్తుందని భయపడ్డాడో, లేదా నిజాయితీగా నిరాకరించాడో కానీ, జీరో చేయడానికి ఇష్టపడలేదని తెలుస్తోంది. దీంతో ఆ ఖరీదుదారుడు దాడువాయి ప్రమేయం లేకుండానే నేరుగా బస్తాలను బయటకు తీసుకెళ్లి వే బ్రిడ్జి ద్వారా జీరోకు పాల్పడ్డాడని తెలుస్తోంది.




**బిల్ టు బిల్ పేరుతో 290 బస్తాలు మాయం..**

అసలు సినిమా ఈనెల 15న జరిగింది. అదే కోల్డ్ స్టోరేజ్ లో ఓ ఖరీదు వ్యాపారి బిల్ టు బిల్ అనే కొత్త పేరుతో ఏకంగా 290 బస్తాలను దాడువాయి లేకుండా, మార్కెట్ కు ఎలాంటి పట్టీలు సమర్పించకుండా వే బ్రిడ్జి తూకం ద్వారా కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. ఇతను ఆడిందే ఆట, పాడిందే పాటగా ప్రతిరోజూ వందల బస్తాలు వే బ్రిడ్జి కాంటానే పెడుతూ యథేచ్ఛగా జీరో దందాకు పాల్పడుతున్నాడని రైతులు ఆరోపిస్తున్నారు. మార్కెట్ లో జరిగే లావాదేవీలపై మార్కెట్ కు ఫీజు 1%, ధరల్లో వ్యత్యాసం (ఆర్ డీ)ఫీజును లెక్కేస్తే ఈ 190 బస్తాలపైనే ప్రభుత్వానికి వేల రూపాయల నష్టం. ఇలా రోజూ వందలాది బస్తాలు జరుగుతుంటే నెలకు కోట్లలో ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతున్నట్లే.

**అసలు దోషులు ఎవరు?**

ఆసియాలోనే రెండో అతిపెద్ద మార్కెట్ అయిన ఏనుమాముల లాంటి చోట జరుగుతున్న ఈ భారీ దందాను అరికట్టేందుకు చిన్న మార్కెట్ ల కార్యదర్శులను పంపడం ఏమిటి? వీరు ఈ మాఫియాను అరికట్టగలరా? మార్కెట్ విజిలెన్స్ విభాగం ఏం చేస్తోంది? వ్యాపారులకు, కొందరు మార్కెట్ అధికారులకు మధ్య ఉన్న సన్నిహిత సంబంధమే ఈ అక్రమాలకు తెరవెనుక కారణమా? ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, మార్కెటింగ్ శాఖ ఉన్నతాధికారులు ప్రత్యేక విజిలెన్స్ బృందాన్ని ఏర్పాటు చేసి, కోల్డ్ స్టోరేజీల స్టాక్, వే బ్రిడ్జి స్లిప్పులు, మార్కెట్ పట్టీలను క్షుణ్ణంగా పోల్చి చూసి కఠిన చర్యలు తీసుకోకపోతే, అటు రైతులకు, ఇటు ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి పడుతుందని రైతు సంఘాల నాయకులు హెచ్చరిస్తున్నారు.

# నిండు కుండలా చెరువులు

**పరవళ్లు తొక్కుతున్న మత్తళ్లు**



**కాకతీయ, పెద్దవంగర :** ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో పెద్ద వంగర మండలంలో ఉన్న చెరువులు నిండు కుండలను తలపిస్తున్నాయి. వరద నీటితో చెరువులు పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరుకున్నాయి. దీంతో కొన్ని చెరువులు తప్ప మిగిలిన చెరువులు నిండు కుండలా తలపిస్తున్నాయి. మరికొన్ని చెరువులు అలుగులు పారుతున్నాయి. కొరిపెల్లి, వడ్డే కొత్తపల్లి, పెద్దవంగర, చిట్యాల చెరువులు నిండి కలుజులు ప్రవహిస్తున్నాయి. దీంతో ఖరీఫ్ వరి సాగుకు ఢోకా వుండదని ఆయకట్టు రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అంతకు ముందు ఆగస్టు నెలలో రెండు మూడు రోజుల పాటు వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో చెరువుల్లో అంతంతమాత్రంగానే నీరు వుంది. దీంతో వరి సాగు చేసే ఆయకట్టు రైతులు ఆందోళన చెందారు. ఇటువంటి తరుణంలో భారీ వర్షాలు కురిసి, చెరువులు నిండాయి. ప్రస్తుతం మండలంలో ఎక్కడ చూసినా సాగునీటి చెరువులు నిండు కుండలను తలపిస్తున్నాయి. దాదాపు అన్ని చెరువులు నిండిపోయి అలుగులు (పొర్లుకట్ట) పారుతున్నాయి. దీనివల్ల ఖరీఫ్ వరిసాగుకు నీటి కొరత వుండదని, అంతేకాక భూగర్భ జలాలు బాగా వృద్ధి చెందుతాయని రైతులు చెబుతున్నారు. పెద్ద చెరువులు, ఆవలు వున్న ప్రాంతాల్లో రబీ పంటకు కూడా నీరు అందుబాటులో వుంటుందని ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు.అలాగే మండల పరిధిలోని వడ్డే కొత్తపల్లి గ్రామంలోని ఆయుర్వేద దవాఖానలో మోకాళ్ల లోతు వర్షపు నీరు చేరాయి. దాంతో సామాగ్రి తడసి ముద్దాయ్యాయి.

# పేదరికాన్ని జయించిన గొంతు.. మిమిక్రీలో కిరణ్‌కుమార్ ప్రత్యేక గుర్తింపు




**కాకతీయ, శంకరపట్నం:** ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ భారాలు ఆయన కలలకు అడ్డుకట్ట వేయలేక పోయాయి. శంకరపట్నం మండలం వంకాయగూడెం గ్రామానికి చెందిన రౌతు రాజమణి-మల్లయ్య దంపతుల ఏకైక కుమారుడు రౌతు కిరణ్‌కుమార్ 2012లో మిమిక్రీ కళాకారుడిగా ప్రస్థానం ప్రారంభించారు. తండ్రి లారీ డ్రైవర్‌గా పనిచేయగా, 2014లో గుండెపోటుతో మృతి చెందారు. తల్లి రాజమణి ప్రోత్సాహంతో కిరణ్‌కుమార్ ముందుకు సాగారు. ప్రత్యేక శిక్షణ లేకుండానే సాధన చేసి 70కిపైగా నటులు, రాజకీయ నాయకుల గొంతులతో పాటు జంతువులు, యంత్రాల శబ్దాలను అనుకరించే స్థాయికి ఎదిగారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో వేలాది వేదికలపై ప్రదర్శనలు ఇచ్చారు. మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ చేతుల మీదుగా రవీంద్రభారతి, త్యాగరాయ గానసభలో రెండుసార్లు సన్మానాలు, అవార్డులు అందుకున్నారు. పలువురు కలెక్టర్లు, పోలీస్ కమిషనర్ల చేతుల మీదుగా సత్కారాలు పొందారు. కళాకారులు, అభిమానులు ఆయనను డాక్టర్ నేరెళ్ల వేణుమాధవ్ ప్రియ శిష్యుడిగా పిలుస్తారు. 2013లో పావనిని వివాహం చేసుకున్న ఆయనకు కృష్ణ కార్తీక్, లహ శ్రీ ఇద్దరు పిల్లలు.

# సాయి వర్షిణికి సీపీ శ్వేత అభినందనలు

**సాఫ్ట్‌బాల్ అండర్-15 ఆసియా కప్‌లో దేశం తరపున ప్రాతినిధ్యం**




**కాకతీయ, హనుమకొండ :** భారత సాఫ్ట్‌బాల్ జట్టుకు ఎంపికైన హనుమకొండకు చెందిన క్రీడాకారిణి వెల్పుల సాయి వర్షిణిని వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేత అభినందించారు. తెలంగాణ రాష్ట్ర సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ పిల్లి సాంబశివరావు ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ సెక్రటరీ తాబేటి రాజేందర్, ఉపాధ్యక్షుడు పెరుమాండ్ల సాంబమూర్తి, కోచ్ పోలేపాక వినయ్ ఆధ్వర్యంలో ప్రతినిధులు గురువారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సీపీని కలిశారు. ఈ సందర్భంగా సీపీ శ్వేత మాట్లాడుతూ భారత జట్టుకు సాయి వర్షిణి ఎంపిక కావడం అభినందనీయమన్నారు. క్రీడాకారిణిగా ఎదిగేందుకు తల్లిదండ్రులు అందిస్తున్న ప్రోత్సాహం ప్రశంసనీయమన్నారు. హనుమకొండకు చెందిన అనిల్, సుజాత దంపతుల కుమార్తె సాయి వర్షిణి గ్రీన్‌వుడ్ స్కూల్‌లో 8వ తరగతి చదువుతున్నట్లు అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. చైనాలోని వుక్సీ నగరంలో అక్టోబర్ 12 నుంచి 18 వరకు జరగనున్న 5వ అండర్15 ఉమెన్స్ సాఫ్ట్‌బాల్ ఆసియా కప్2026లో సాయి వర్షిణి పాల్గొననున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సాయి వర్షిణి తండ్రి అనిల్, అసోసియేషన్ ప్రతినిధులు, కోచ్ పాల్గొన్నారు.

# గూడూరు జయశ్రీకి న్యాయం చేయాలి

- ఇంట్లో బంధించిన అత్త మీరాబాయిపై చర్యలు తీసుకోవాలి
- రాసిచ్చిన ఇల్లు, ఆస్తులు ఇప్పించాలి
- ప్రజా సంఘాల నాయకులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ



**కాకతీయ, మహబూబాబాద్ :** న్యాయం కోసం ఇంటిలో బంధించబడి నిరసన చేస్తున్న గూడూరు జయశ్రీకి న్యాయం చేయాలని ప్రజా సంఘాల నాయకులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, చుంచు రాజేందర్, నేదునూరి జ్యోతి, మాదాసి సురేష్ కోరారు. గురువారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సుబేదారి ఎస్సై సుమన్‌కు వినతిపత్రం అందజేశారు. జయశ్రీపై గతంలో అత్త మీరాబాయి, భర్త రాధాకృష్ణ గృహహింసకు పాల్పడి అదనపు కట్నం తేవాలని వేధించారని, దీనిపై ఆమె సుబేదారి పోలీస్‌స్టేషన్‌లో కేసు పెట్టారని నాయకులు తెలిపారు. రాజీ మార్గంలో హనుమకొండ రాంనగర్‌లోని ఇల్లు, హనుమకొండ చౌరస్తాలోని షాపును నోటరీ పత్రం ద్వారా జయశ్రీకి రాసిచ్చారని పేర్కొన్నారు. అయితే 10 సంవత్సరాల తర్వాత కోర్టుకు వెళ్లి జయశ్రీతో పాటు మనవడు కార్తీక్, మనవరాలు తేజస్వినిని బయటకు పంపించారని తెలిపారు. మూడు రోజుల క్రితం గుర్తుతెలియని వ్యక్తులతో జయశ్రీ సామాను తరలిస్తుండగా ఆమె, కూతురు అడ్డుకున్నారని, దీంతో మీరాబాయి, ఆమె కూతుర్లు, అల్లుళ్లు కలిసి ఇద్దరినీ ఇంట్లో బంధించి తాళం వేశారని నాయకులు పేర్కొన్నారు. బాధితులకు తిండి, నిద్ర లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వెంటనే జోక్యం చేసుకుని న్యాయం చేయాలని ఎస్సై సుమన్‌ను కోరారు. కార్యక్రమంలో కేరళ ప్రసాద్ పటేల్, జంపాల కళా, సంగెం స్వరూప, పొడిచేటి సరళ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్ష సూచన.. అప్రమత్తంగా ఉండాలి

**బల్దియా కమిషనర్ టి వెంకన్న**



**కాకతీయ, వరంగల్ ప్రతినిధి :** రానున్న రెండు రోజులు భారీ వర్ష సూచన నేపథ్యంలో నగర ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి వెంకన్న ఆదేశించారు. గురువారం ఇంజనీరింగ్, శానిటేషన్, టౌన్ ప్లానింగ్, డీఆర్ఎఫ్ అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. రెస్క్యూ బృందాలు, జేసీబీలు, డీవాటరింగ్ మోటార్లను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలను గుర్తించి అవసరమైతే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు జిడబ్ల్యూఎంసి కంట్రోల్ రూం: 9701999645, టోల్ ఫ్రీ: 1800 425 1980, వాట్సాప్: 9701999676 నంబర్లను సంప్రదించాలని కోరారు.

# మారుమూల గూడాలకు విద్య.. మల్లూరుకు అభివృద్ధి

- గిరిజన చిన్నారులకు నాణ్యమైన విద్యే లక్ష్యం
- పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క
- మామిడిగూడెంలో మౌలిక వసతులకు హామీ





**కాకతీయ, ఏటూరునాగారం :** మారుమూల గిరిజన గూడాల్లోని చిన్నారులకు విద్యను చేరువ చేసి నాణ్యమైన విద్యావకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం ఏటూరునాగారం మండలం మామిడిగూడెంలో సింగరేణి కాలరీస్ సీఎస్ఆర్ నిధులు రూ.15 లక్షలతో ఏర్పాటు చేసిన కంటైనర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను, కొమరం భీమ్‌నగర్ కాలనీలో రూ.5 లక్షల సీఎస్ఆర్ నిధులతో ఏర్పాటు చేసిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ భోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి ప్రారంభించారు. పాఠశాలలు, రహదారులు, విద్యుత్ సౌకర్యాలు లేని అటవీ ప్రాంతాల్లోనూ విద్యకు ఆటంకం లేకుండా అవసరమైన చోట కంటైనర్ పాఠశాలలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మామిడిగూడెం గుత్తికోయ గూడెం విద్యార్థులు తెలుగు, ఆంగ్లంలో పాటలు, కథలు, సంభాషణలతో ప్రదర్శించిన ప్రతిభను మంత్రి అభినందించారు. ఉపాధ్యాయులు ఇర్ప మధు, సారంగం సేవలను ప్రశంసించారు. మామిడిగూడెంలో బోరు, తాగునీరు, సౌర విద్యుత్ సదుపాయాలు కల్పిస్తామని, రహదారులకు అటవీ అనుమతులు పొందేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. అనంతరం విద్యార్థులకు ఏకరూప దుస్తులు, బూట్లు పంపిణీ చేసి వారితో కలిసి అల్పాహారం చేశారు. మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి ఆలయ సహజ వాతావరణాన్ని పరిరక్షిస్తూ సమగ్ర మాస్టర్‌ప్లాన్ రూపొందించాలని మంత్రి సీతక్క సూచించారు. భక్తులకు తాగునీరు, పారిశుద్ధ్యం, విశ్రాంతి ప్రదేశాలు, పార్కింగ్, రాకపోకల మార్గాలు, వసతి గదులు, కల్యాణ మండపం వంటి సౌకర్యాలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని ఆలయ మండపం విస్తరణకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం నూతన గోశాల నిర్మాణానికి కలెక్టర్‌తో కలిసి భూమిపూజ చేశారు.

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- వర్షంలో నిమజ్జన ఏర్పాట్లపై సీపీ, కమిషనర్ ప్రత్యేక పర్యవేక్షణ
- చిన్నవడ్డేపల్లి చెరువులో క్షేత్రస్థాయి పరిశీలన



**కాకతీయ, వరంగల్ ప్రతినిధి :** వర్షం కురుస్తున్న నేపథ్యంలో గణేశ్ నిమజ్జన ప్రక్రియకు ఎలాంటి ఆటంకం కలగకుండా అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని వరంగల్ సీపీ శ్వేత, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి.వెంకన్న ఆదేశించారు. గురువారం ఉదయం నగరంలోని చిన్నవడ్డేపల్లి చెరువు వద్ద కొనసాగుతున్న నిమజ్జన ఏర్పాట్లను వారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిమజ్జనం జరుగుతున్న తీరు, భక్తుల రాకపోకలు, భద్రత, పారిశుద్ధ్య ఏర్పాట్లను పరిశీలించి అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు నిమజ్జనమైన విగ్రహాల సంఖ్య, ఇంకా చేయాల్సిన వాటి వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వర్షం నేపథ్యంలో ఉత్సవ కమిటీలు తమ విగ్రహాలను సాధ్యమైనంత త్వరగా నిమజ్జన కేంద్రాలకు తీసుకువచ్చి నిమజ్జనం పూర్తి చేసుకునేలా సూచించాలని అధికారులను ఆదేశించారు. భక్తులు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పోలీస్, మున్సిపల్, ఇరిగేషన్, వైద్య ఆరోగ్య, రెవెన్యూ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా పూర్తయ్యేలా చూడాలని కోరారు. నిమజ్జనం పూర్తైన వెంటనే విగ్రహాల అవశేషాలు, వ్యర్థాలను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు పారిశుద్ధ్య సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండాలని కమిషనర్ వెంకన్న ఆదేశించారు. పరిశీలనలో జీడబ్ల్యూఎంసీ ఎస్ఈ రాజ్ కుమార్, ఎంహెచ్ వో డాక్టర్ రాజేష్, ఇరిగేషన్ ఈఈ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలు.. అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- చెరువులు, వాగులు, నాలాల్లో నీటిమట్టాలను పర్యవేక్షించాలి
- ఇబ్బందులు ఎదురయ్యే ప్రాంతాల్లో ముందస్తు చర్యలు
- వరద నీరు రహదారులపైకి వచ్చే ప్రాంతాలను గుర్తించాలి
- కంట్రోల్ రూమ్‌లో 24 గంటలు సిబ్బంది అందుబాటులో ఉండాలి
- ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమన్వయంతో పనిచేయాలి
- హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి



**కాకతీయ, హనుమకొండ :** జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, చెరువులు, వాగులు, వంకలు, నాలాల్లో నీటిమట్టాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఇబ్బందులు ఎదురయ్యే ప్రాంతాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి ఆదేశించారు. ఎక్కడ సమస్య తలెత్తే అవకాశం ఉందో ముందుగానే గుర్తించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. గురువారం హనుమకొండ కలెక్టరేట్ నుంచి వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపీడీవోలతో గూగుల్ మీట్ నిర్వహించిన కలెక్టర్, జిల్లాలో వర్ష ప్రభావం, ప్రస్తుత పరిస్థితులు, గురు, శుక్రవారాల్లో భారీ వర్షాలకు ఉన్న హెచ్చరికలపై సమీక్షించారు. మండలాల వారీగా వర్షపాతం, చెరువులు, వాగులు, వంకలు, రహదారుల పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.

**లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక నిఘా**

వేలేరు, ఆత్మకూర్ మండలాల్లో బుధవారం అధిక వర్షపాతం నమోదైందని కలెక్టర్ తెలిపారు. గురు, శుక్రవారాల్లో ఆకస్మికంగా భారీ వర్షాలు కురిస్తే వాగులు, వంకలు పొంగిపొర్లి రహదారులపైకి వరద నీరు వచ్చే అవకాశం ఉందన్నారు. గతంలో సమస్యలు ఎదురైన ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అవసరమైన ప్రాంతాల్లో ఇసుక బస్తాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. జిల్లాలోని అన్ని చెరువుల్లో నీటి నిల్వలను సాగునీటి పారుదల శాఖ అధికారులు ఎప్పటికప్పుడు సేకరించాలని కలెక్టర్ ఆదేశించారు. వర్షపాతం పెరిగినప్పుడు చెరువుల నీటిమట్టం, నీటి ప్రవాహాన్ని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నాలాల్లో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తను వెంటనే తొలగించాలని, ప్రధాన నాలాల్లో వరద నీరు సజావుగా ప్రవహించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అవసరమైన ప్రాంతాల్లో జేసీబీలు, ఇతర యంత్రాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు.

**క్షేత్రస్థాయిలో వెంటనే స్పందించాలి**

భారీ వర్షాల సమయంలో అధికారులు తమ పరిధిలోనే అందుబాటులో ఉండి, సమస్య తలెత్తిన వెంటనే క్షేత్రస్థాయిలో స్పందించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. కంట్రోల్ రూమ్‌లో అధికారులు, సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, అత్యవసర సమాచారంపై వెంటనే స్పందించాలని సూచించారు. రహదారులు, వాగులు, వంకలు, చెరువులు, డ్రైనేజీ వ్యవస్థల పరిస్థితిపై నిరంతరం నిఘా ఉంచాలని, వర్షాల కారణంగా జరిగిన నష్టంపై వెంటనే నివేదికలు అందించాలని ఆదేశించారు. ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ గూగుల్ మీట్‌లో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వెంకన్న, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు వెంకటేష్, డీఎస్ వెంకన్న, జడ్పీ సీఈఓ శేషాద్రి, పరకాల మున్సిపల్ కమిషనర్ పవన్, సాగునీటి పారుదల శాఖ ఈఈ మంగీలాల్, రోడ్లు, భవనాలు శాఖ ఈఈ దేవిక చౌహాన్, ఇతర శాఖల జిల్లా అధికారులు, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# యుద్ధభూమి కాకతీయ యూనివర్సిటీ పాట విడుదల

- 50 ఏళ్ల ప్రస్థానాన్ని ప్రతిబింబించేలా రూపకల్పన
- ఎన్ఎస్ఎస్ సేవలకు గుర్తుగా పూర్వ వాలంటీర్లకు సన్మానం
- వీసీ కర్నాటి ప్రతాపరెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్ర



**కాకతీయ, హనుమకొండ :** కాకతీయ విశ్వవిద్యాలయం 50 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) సెల్ ఆధ్వర్యంలో వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ 50 ఏళ్ల చరిత్ర, విద్యార్థి ఉద్యమాలు, సామాజిక సేవలు, విద్య, పరిశోధన ప్రస్థానాన్ని ప్రతిబింబించే యుద్ధభూమి కాకతీయ యూనివర్సిటీ పూర్తి పాటను విడుదల చేశారు. ఎన్ఎస్ఎస్ సెల్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసన్ నారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ కర్నాటి ప్రతాపరెడ్డి ముఖ్యఅతిథిగా, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్ర విశిష్ట అతిథిగా హాజరయ్యారు. గతంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లుగా పనిచేసిన ప్రొఫెసర్ సీతారాం నాయక్, ప్రొఫెసర్ వెంకటనారాయణ, ప్రొఫెసర్ సురేష్‌లాల్, ప్రొఫెసర్ జ్యోతి, ఎం.శంకరయ్యతో పాటు పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు. పూర్వ కోఆర్డినేటర్లు, ప్రోగ్రాం అధికారులు, సీనియర్ వాలంటీర్లను సన్మానించారు. కాకతీయ విశ్వవిద్యాలయంలో ఎన్ఎస్ఎస్‌కు ప్రత్యేక భవన నిర్మాణానికి కృషి చేస్తామని వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ కర్నాటి ప్రతాపరెడ్డి తెలిపారు. అనంతరం వైస్‌చాన్స్‌లర్, రిజిస్ట్రార్ కలిసి యుద్ధభూమి కాకతీయ యూనివర్సిటీ పాటను విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో విద్యార్థుల పోరాటం, సామాజిక కార్యక్రమాలు, పరిశోధనలు, ఉన్నత విద్యలో యూనివర్సిటీ ప్రస్థానాన్ని ప్రతిబింబించేలా పాటను రూపొందించినట్లు నిర్వాహకులు తెలిపారు. నేరెళ్ల దేవేందర్ రచించగా, ఇనుగుర్తి మధు ఆలపించారు. రాచకొండ ప్రవీణ్, గుంపెల్లి గౌతమ్ నిర్మాతలుగా వ్యవహరించారు. జబర్దస్త్ కళాకారులు, గాయకులు, వివిధ కళాశాలల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు నృత్యాలు, గేయాలతో అలరించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కన్వీనర్లు, ప్రోగ్రాం అధికారులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# 40 ఏళ్లుగా భక్తిశ్రద్ధలతో గణేష్ నవరాత్రి వేడుకలు

**మహిమగల వినాయకుడిగా పేరుగాంచిన రథశాల వీధి గణేష్**



**కాకతీయ,శంకరపట్నం:** మండల కేంద్రంలోని కేశవపట్నం గ్రామం రథశాల వీధిలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను గత 40 ఏళ్లుగా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. నిష్ఠ, నియమాలతో తొమ్మిది రోజులపాటు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గణేష్ నిమజ్జనోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. బుధవారం భారీ వర్షాలు కురవడంతో నిమజ్జన కార్యక్రమాన్ని గురువారానికి వాయిదా వేశారు. రథశాల వీధిలో ప్రతిష్ఠించే గణేష్ విగ్రహానికి ప్రత్యేక మహిమ ఉందనే నమ్మకంతో మండలంలోని వివిధ గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చి పూజలు నిర్వహిస్తుంటారు. ఏటా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీగా కొనసాగుతోంది. తొమ్మిది రోజులపాటు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించిన అనంతరం గురువారం గణనాథుడిని శోభాయాత్రగా తీసుకెళ్లి నిమజ్జనం చేశారు.

# రెడ్‌క్రాస్ ఎన్నికల బరిలో మొగులోజు రాకేష్




**కాకతీయ, కరీంనగర్:** ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ కరీంనగర్ జిల్లా శాఖ మేనేజింగ్ కమిటీ ఎన్నికల్లో పంచాయతీ కార్యదర్శి మొగులోజు రాకేష్ గురువారం నామినేషన్ దాఖలు చేశారు. సేవా దృక్పథంతో సమాజానికి మరింత విస్తృతంగా సేవలందించేందుకే ఎన్నికల బరిలో నిలిచినట్లు ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు సేవలందిస్తున్న పంచాయతీ కార్యదర్శులు, ఉద్యోగుల గళాన్ని జిల్లా స్థాయి సేవా వేదికపై వినిపించడమే తన ప్రధాన లక్ష్యమన్నారు. తోటి ఉద్యోగుల సహకారం, ఉద్యోగ సంఘాల ప్రోత్సాహం తనపై బాధ్యతను మరింత పెంచాయని తెలిపారు. నామినేషన్ సందర్భంగా మార్గదర్శనం, ఆశీస్సులు అందించిన జిల్లా పంచాయతీ అధికారి, జెడ్పీ సీఈఓ, డీఆర్డీఓ ప్రాజెక్ట్ డైరెక్టర్, ఎంపీడీవోలు, ఎంపీఓలకు కృతజ్ఞతలు తెలిపారు. రెడ్‌క్రాస్ లైఫ్ మెంబర్‌షిప్ కలిగిన ఉద్యోగులు, సభ్యులు, శ్రేయోభిలాషులు తనకు మద్దతు ఇచ్చి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా టీజీఈజేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్‌రెడ్డి, టీఎన్జీవో కరీంనగర్ కార్యదర్శి సంగం లక్ష్మణరావు, రెడ్‌క్రాస్ మాజీ చైర్మన్ కేశవరెడ్డి, పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షుడు గోదారి అజయ్ తదితరులు పాల్గొని రాకేష్‌కు మద్దతు ప్రకటించారు.

# చెరువు మత్తడితో గ్రామస్థుల సంబరాలు



**కాకతీయ, చిగురుమామిడి:** సుందరగిరి గ్రామంలోని ఊర చెరువు మత్తడి పడి పొంగిపొర్లుతుండటంతో గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో సర్పంచ్ జంగ శిరీష రమణారెడ్డి గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఈ ఏడాది సమృద్ధిగా వర్షాలు కురవడంతో గ్రామంలో తాగునీటికి, సాగునీటికి ఎలాంటి ఇబ్బంది లేకుండా పోయిందని హర్షం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో పంటలు బాగా పండి రైతులందరూ సుఖసంతోషాలతో, ఆనందంగా వర్ధిల్లాలని కోరుకుంటూ పూజలు నిర్వహించినట్లు తెలిపారు. చెరువు నిండటంతో గ్రామ ప్రజల్లో ఆనందం నెలకొందన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మెడబోయిన రాజు, వార్డు సభ్యులు వంతడుపుల దిలీప్‌కుమార్, శ్రీమూర్తి శ్రీనివాస్, మంథని ప్రియాంక మహేందర్, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు గందే సంతోష్‌కుమార్, మాజీ దేవస్థానం చైర్మన్ గందే సంపత్‌కుమార్, పెసరూ శ్రీనివాస్, మారుపాక రమేష్, సుంకరి శ్రీనివాస్, కక్కెర్ల వీరకుమార్, పాలకేంద్రం చైర్మన్ పిట్టల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# 30న సిరిసిల్లలో లక్ష మందితో సీఎం సభ

- సీఎం సభను విజయవంతం చేయాలి
- కాంగ్రెస్ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పిలుపు



**కాకతీయ, రుద్రంగి :** సెప్టెంబర్ 30న రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి పాల్గొనే భారీ బహిరంగ సభను లక్ష మందితో నిర్వహించనున్నామని, ప్రజలు విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సభ నిర్వహణపై గురువారం రుద్రంగి మండల కేంద్రంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతో పాటు భవిష్యత్ కార్యాచరణను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చేనేత రంగానికి గత ప్రభుత్వం మిగిల్చిన బకాయిలు చెల్లించడంతో పాటు కార్మికులకు ఆర్డర్లు కల్పిస్తున్నామని చెప్పారు. వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధికి నిధులు వెచ్చిస్తున్నామని, కలికోట సూరమ్మ ప్రాజెక్టు భూసేకరణకు రూ.80 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. 22ఏ భూముల విషయంలో అర్హులైన పేదలకు న్యాయం చేసే దిశగా చర్యలు చేపడుతున్నామని అన్నారు. గ్రామాల నుంచి ప్రజలను తరలించేందుకు అవసరమైన బస్సుల వివరాలను ముందుగానే ఇవ్వాలని సూచించారు. సభను విజయవంతం చేసేందుకు గ్రామ, మండల స్థాయిలో కార్యాచరణ చేపట్టాలని కోరారు.

Printed and published owned by kiran goud arelli be half of amulya publications & printers graphics. printed at hanamkonda and published at H No. 5-12-42, pvr residency, hanuman nagar, hanamkonda- 506009- EDITOR- ARELLI KIRAN GOUD - RNI NO. TG TEL/25/A1234 - contact - 7396604266